


# అంబరాన్నంటిన హోలీ సంబురాలు

వివరాలు లోపలి పేజీల్లో..

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 15, మార్చి 2025 | 16 పేజీలు





## ఇంటికే రాములోరి.. తలంబ్రాలు

ప్రారంభమైన బుకింగ్
ఆర్టీసీ కార్గో ద్వారా ఇళ్లకు చేరనున్న తలంబ్రాలు
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7 డిపోలలో బుకింగ్
ఏప్రిల్ 6న శ్రీరామనవమి



ఏప్రిల్ 6న భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహిస్తారు. పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారు. చైత్ర శుద్ధ నవమి రోజున సీతారాముల కళ్యాణం పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో అత్యంత వైభవంగా కన్నుల విందుగా నిర్వహిస్తారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ఆదాయాన్ని పెంచుకునేందుకు తెలంగాణ ఆర్టీసీ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. ఇప్పటికే పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ఆదాయం పెంపుపై దృష్టి సారించింది. వివిధ రకాల బస్సులను ప్రవేశపెట్టి ఆదాయ మార్గాలను పెంచుకుంటుంది. ఈ క్రమంలోనే ఆర్టీసీ కార్గో ద్వారా కూడా వివిధ రకాల వస్తువులను ఆయా ప్రాంతాలకు చేరుస్తూ ఆదాయాలను పెంచుకుంటుంది. ఈ క్రమంలోనే కార్గో లాజిస్టిక్స్ సేవల ద్వారా ఎంతోమంది ప్రయోజనం పొందుతున్నారు.



2లో..




కోదాడ-ప్రభాతవార్త : కోదాడ నడిబొడ్డున ఆటవిక రాజ్యం పేట్రేగిపోతున్నది. డ్రెయిన్లు-చెరువులు ఇత్యాది ప్రజల సామూహిక ఆస్థుల్ని కొందరు స్వార్ధపరులు నిలువునా మింగేసినా, ఈ దురాగతాలపై చర్యలు తీసుకోవాలని సాక్షాత్తూ ఎంఎల్ఏ పద్మావతీరెడ్డే ఆదేశించినా..మున్సిపాలిటీ చేతులుముడుచుక్కూర్చుంది. దురాక్రమణల తొలగింపులో వారికి సర్వాధికారాలున్నా ఇలా మౌనం పాటిస్తున్నారంటే ఈ అవినీతిలో వాటాదారులంటూ ఎవరైనా ఆరోపిస్తే కాదని అనే నైతికత ఉంటుందా. ఇది చాలా ప్రధాన సమస్య.

## ఆత్మవినాశపు.. అరాచకం

పబ్లిక్ ప్రదేశాలు కబ్జా
స్వార్ధపరుల చెరలో డ్రెయిన్లు-చెరువులు
ఎంఎల్ఏ తొలగించమన్నా దిక్కు లేదిక్కడ
చేష్టలుడిగి చూస్తున్న మున్సిపాలిటి
వరదలు ముంచేస్తున్నా అనాగరికంగా బతకడమే


### కోదాడ నడిరోడ్డుపై ఆటవిక రాజ్యం



2లో..

పట్టణంలోని అనేక ప్రాంతాల్లో మురుగు కాల్వలపై శ్లాబులు పోసుకుని, దానిపై చిన్నపాటి భవనసముదాయాలు నిర్మించుకుని, వ్యాపారాలు వెలగబెడుతున్నారు. అడిగే దిక్కులేదిక్కడ. పైన చెప్పాం కదా ఎంఎల్ఏ నే ఏమీ చేయలేకపోయారనీ. మరి ఇంతటి నాగరిక సమాజం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు.. రిజర్వేషన్ల గండం




2లో..

### వ్యక్తిగత ప్రచారాలకు బ్రేక్

సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిన నాయకులు
సమావేశాలు లేవు..
దావతులు లేవు..

హుజూర్నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త : హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు రిజర్వేషన్లు గండంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం



## బరితెగింపు వెనుక.. బలమేమిటో?

-జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా
-నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్న అధికారులకు తప్పని ఒత్తిళ్ళు
-అక్రమ ఇసుక రవాణాకు అడ్డాలుగా మారుతున్న వాగులు
-పగలు డప్పింగ్ చేసి .. రాత్రి వేళల్లో లోడింగ్
-జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తున్న రెవెన్యూ శాఖ

2వ పేజీలో..

భువనగిరి, ప్రభాతవార్త : అధికారుల కన్నుసన్నల్లోనే జోరుగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది. ఇసుక అక్రమ రవాణాతో భూగర్భజలాలు పాతాళానికి పడిపోయి తమ జీవితాలు రోడ్డున పడుతున్నాయని యాదాద్రి జిల్లా పరిధిలోని రాజాపేట మండల రైతులు అఖిలపక్షాల సారధ్యంలో నేరుగా జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి తాము పడుతున్న అరిగోసలను విన్నవించుకున్నారు.

# గృహాలకే రాములోరి తలంబ్రాలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం తరపున కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించడం ఆనవాయితీ. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి భగవంతుడు కృపకు పాత్రులు అవుతారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాములోరి తలంబ్రాలను గృహాలకు పంపించేలా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు. కార్గో ద్వారా గృహాలకు తలంబ్రాలను చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు ఉన్నాయి. ఆయా బస్సు డిపో లో సంప్రదించాల్సిన నంబర్లు అధికారులు ప్రకటించారు. సదరు నంబర్లకు ఫోన్ చేసి తలంబ్రాలు విషయమై బుక్ చేసుకోవచ్చు. ఆర్టీసీ కార్గో ద్వారా తలంబ్రాలు పొందేందుకుగాను 151 రూపాయలు చెల్లించి సమీపంలోని కార్గో కార్యాలయం లో ఆన్లైన్ బుకింగ్ చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈనెల 12న బుకింగ్ ప్రారంభమైంది. ఏప్రిల్ 7 వరకు బుకింగ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత గృహాలకు కార్గో ద్వారా తలంబ్రాలు పంపిస్తారు. యాదగిరిగుట్ట డిపో పరిధిలో9154298697 నంబర్కు, కోదాడ డిపో పరిధిలో 9154298696 నంబర్ కు , సూర్యాపేట డిపో పరి 9154298695 నంబర్కు, మిర్యాలగూడ డిపో పరిధిలో9154298693 నంబర్కు , నార్కెట్ పల్లి డిపో పరిధి9154298692 నంబర్కు, దేవరకొండ డిపో పరిధిలో 9154298694 నంబర్ కు , నల్లగొండ డిపో పరిధిలో9154298691 నంబర్కు, ఆర్ఎమ్ఈ9154298690 నంబర్లకు ఫోన్ చేసి బుకింగ్ చేసుకోవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి ఎంతోమంది భక్తులు భద్రాచలం సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు వెళ్తారు. వెళ్లలేని వారు స్వామివారి తలంబ్రాలను కార్గో ద్వారా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏడు ఆర్టీసీ డిపోల పరిధిలో అధికారులు ఇప్పటికే బుకింగ్ ప్రారంభించారు. విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆయా డిపోల పరిధిలోని గ్రామాలకు సమాచారాన్ని చేరవేస్తున్నారు. శ్రీరామనవమి వేడుకలు దేశవ్యాప్తంగా అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రతి సంవత్సరము వినాయక చవితి తో పండగలు ప్రారంభమై శ్రీరామనవమితో ముగుస్తాయి. ప్రతి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం సర్వసాధారణం. పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం కూడా వెళ్లి సీతారాముల కళ్యాణాన్ని తిలకించే భక్తులు ఎంతోమంది ఉన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# బరితెగింపు వెనుక బలమేమిటో ..?

(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా ... యాదాద్రి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్టకు కూతవేటు దూరంలోని మల్లాపురం, దాతరపల్లి, ధర్మరెడ్డిగూడెం తదితర గ్రామాల్లో కృత్రిమ ఇసుక తయారు చేయడానికి దర్జాగా ఇసుక ఫిల్టర్లు ఏర్పాటు చేసిన విషయం రెవెన్యూ అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోకపోతుండడంతో అనేక ఆరోపణలు, అనుమానాలకు తావిస్తున్నాయి. అలాగే వలిగొండ, గుండాల, ఆత్మకూరు(ఎం), మోత్కూరు, అడ్డగూడూరు, ఆలేరు, తదితర మండలాల్లో పగలు రహస్య ప్రాంతాల్లో ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ చేసి రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా లోడింగ్ చేసి ఇతర ప్రదేశాలకు తరలిస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. వీటిని నిరోధించాల్సిన అధికార యంత్రాంగం నేరుగా కొన్ని మండలాల్లో ఇసుక అక్రమ రవాణా చేసే అక్రమార్కులతోనే చేతులు కలుపుతున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. ఎవరైనా సాహసం చేసి ఇసుక అక్రమ రవాణాపై సమాచారం ఇచ్చిన వివరాలనే నేరుగా ఇసుక అక్రమ రవాణా చేసే అక్రమార్కులకే చేరవేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుక మాఫియాపై కొరడా ఝులిపించడానికి మొగ్గు చూపడం లేదన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఎటువంటి సాగునీటి వనరులు లేని వ్యవసాయ రైతాంగం బిక్కేరువాగునే నమ్ముకుని జీవన పోరాటం సాగిస్తున్న కర్షకులకు ఇసుక అక్రమ రవాణాతో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయి అరిగోసలు పడుతున్నా ... ఇసుక అక్రమ రవాణాకు కళ్ళెం వేయలేకపోతున్నారు. రాజాపేట మండలంలోని రేణుకుంట, బేగంపేట గ్రామాల రైతులు వాగులను పిండి ఇసుకను అక్రమ రవాణా చేస్తే బిక్కేరువాగులనే బొందలుగా మారుతుండడంతో త్రాగునీరు కరువై తమ పంటలు బీటలు పారి ఎండిపోతున్నాయని, పార్టీల తారతమ్యం లేకుండా అఖిలపక్షాల సారధ్యంతో క్షేత్రస్థాయిలోని అధికారులతో పాటు జిల్లా కేంద్రంలోని ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా తమ గోడును విన్నవించుకున్న అక్రమ ఇసుక రవాణా మాత్రం ఆగడం లేదు. ఎవరి మామూళ్ళు వారికి ఇస్తున్నామంటూ ఇసుక అక్రమ రవాణా చేసే అక్రమార్కులు మరింత భరితెగింపుకు పాల్పడుతుండడంతో ప్రశాంత వాతావరణంలో జీవనం గడుపుతున్న పల్లెల్లో శాంతిభద్రతలకు విఘాతం తలెత్తే పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల రాచకొండ పోలీసు కమీషనరేట్ పరిధిలో ఇసుక మాఫియా వెనుక ఎంతటి పెద్ద వారు ఉన్నా ... వదలకుండా అక్రమార్కులపై కొరడా ఝులిపించాలంటూ స్పష్టమైన ఆదేశాలను జారీ చేస్తున్నా యాదగిరిగుట్ట, రాజాపేట మండలంలో మాత్రం ఇసుక రవాణా మాత్రం యధ్ధేశ్చగా సాగుతుండడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ... ఒకవైపు భూగర్భజలాలు అడుగంటిపోయి అన్నమో రామచంద్ర అంటున్న అన్నదాతలకు అండగా నిలవాల్సిన అధికార యంత్రాంగమే కృత్రిమ ఇసుకను తయారు చేయడానికి బరితెగిస్తున్న అక్రమార్కులకే కొమ్ముకాయడంతో పాటు బిక్కేరువాగు నుంచి వాల్టాచట్టానికి తూట్లు పొడుస్తూ బాహటంగానే ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అటువైపు దృష్టి సారించకపోవడం వెనుక ఉన్న మర్మం ఏమిటని పలువురు నిశితంగా ప్రశిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా నిలువరించాలంటూ ఒకవైపు జిల్లా కలెక్టర్ మరోవైపు సాక్షాత్తు రాచకొండ పోలీసు కమీషనర్ స్పష్టమైన ఆదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నా జిల్లాలో మాత్రం అక్రమ ఇసుక రవాణాకు ఇప్పట్లో కళ్ళెం పడే వాతావరణం కనిపించకపోతుండడం గమనార్హం.

# ఆత్మవినాశపు అరాచకం

(మొదటి పేజీ తరువాయి..)

ముందర వీళ్ల పప్పులు ఎలా ఉడుకుతున్నాయో అర్ధం కావడంలేదు.

### పంట కాల్వ కబ్జా

పట్టణంలో లాల్బంగ్లా వద్ద పెద్దచెర్వు ఉంది. ట్యాంక్లోకి బయటినుంచి వచ్చే వరద నీటి మార్గం (ఇన్ఫ్లో ఛానల్) వెడల్పు 10 అడుగులు. కబ్జాకోర్లు దీన్నీ వదల్లేదు. ఆక్రమించి పారేసి కట్టడాలతో పూడ్చిపెట్టారు. దీంతో గడచిన ఏడాది సెప్టెంబర్లో సంభవించిన వరదలకు సూర్యాపేట్ రోడ్లో రంగాథియేటర్-శ్రీనివాసా థియేటర్ల మధ్య ప్రాంతమంతా ముంపుకు గురై, స్థానిక ప్రజలు వారం రోజుల పాటు అవస్థలు పడ్డారు. గంటలతరబడి జాతీయ రహదారిపై ట్రాఫిక్కి అంతరాయం ఏర్పడింది. ఇదొక ఉదాహరణ మాత్రమే. కోదాడ పట్టణంలో అడుగడుగునా పబ్లిక్ ఆస్థుల్ని కొందరు పెద్దమనుషులు చెరపట్టారు. కొన్నిచోట్లయితే రియలెస్టేట్ వ్యాపారం కూడా యదేఛ్చగా సాగుతున్నది. ప్రజలంతా స్వఛ్ఛందంగా సంఘటితమై ఫిర్యాదులు ఇస్తున్నా ఎవడూ పట్టించుకోడు. మరో సారి చెప్పాల్సి వస్తున్నది..ఇక్కడ ఎంఎల్ఏ కే ఠికాణా లేదు. ఆరు మాసాలైనా నేటికీ చర్యలు లేకపోవడం బాధాకరం.

### తప్పంతా మున్సిపాలిటీదే

ఇలాంటి సందర్భాల్లో సంబంధిత మున్సిపాలిటీలు ఎలా వ్యవహరించాలో మనమంటూ ఓ చట్టాన్ని రాసుకున్నాం. తెలంగాణా మున్సిపల్ ఏక్ట్-2019-జిహెచ్ఎంసి ఏక్ట్-1955 అలానే తెలంగాణా మున్సిపల్ ఏక్ట్ 1965లోని సెక్షన్ 153-405 ల్లో కమీషనర్కి విస్తృతాధికారాలు సంక్రమించబడ్డాయి. మున్సిపాలిటీ పరిధిలో ఏ దురాక్రమణలనైనా కమీషనర్ తక్షణం తొలగించాలని అందులో పొందుపరిచారు. బిల్డింగ్ రూల్స్-2012 ద్వారా డ్రెయిన్లమీద గానీ, లేదా చెరువులు కాలువల బఫర్జోన్స్లోగానీ అనుమతిలేని భవనాలు నిరి మ్మస్తే కూల్చేయాలన్నారు. ఫిర్యాదులు అందగానే తదనుగుణంగా కమీషనర్ వేగంగా స్పందించి, విచారణ జరిపి ఆరోపణలు నిజమైన పక్షంలో వేగంగా చర్యలు ఉండాలని, ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మున్సిపల్ ఎడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖకు ఏక్షన్ టేకెన్ రిపోర్ట్(ఎటిఆర్) సమర్పించాలని కూడా ఆ చట్టంలో స్పష్టంగా ఉంది. ప్రతీ సోమవారం ప్రజలనుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యను చక్కదిద్దాల్సిన బాధ్యతనీ ఏక్ట్ వీళ్ళకిచ్చింది. మరి ఇంత పగడ్బందీగా రూల్స్ ఉంటే, ఎంఎల్ఏ ఆదేశాలను సయితం మున్సిపాలిటీ చెత్తబుట్టలో పారేసిందంటే.,ఈ అక్రమాల్లో వీళ్లకి వాటాలు లేవని ఎలా అనుకోగలం. వారి చేతులైనా తుడుస్తూ ఉండిఉండాలి లేదా అసమర్ధులైనా అయి ఉండాలి. ఈరెంటిలో మున్సిపాలిటీ అధికారుల క్వాలిఫికేషన్ ఏంటో వారే తేల్చుకోవాలి. ఎందుకంటే మీరు కోదాడ ప్రజలముందర చేతులు కట్టుకుని తలవంచుకోవాల్సిన రోజు వస్తుంది. అక్కడి దాకా తెచ్చుకోకుంటే మంచిది. "ఆత్మవినాశపు అరాచం" అనే శ్రీర్షికను ఈ వార్తకు జోడించాం. దాని అర్ధమేంటో తెలుసా ? ఎవరైతే కబ్జాదారులున్నారో వారు కూడా విద్యావంతులు, వినయసంపన్నులే అయి ఉంటారు. ప్రజల ఆస్థుల్ని ఆక్రమించి సమాజానికి చేటు తేకుండా ఉండాల్సిన నైతిక బాధ్యత వాళ్లమీదా ఉంటుంది. మున్సిపాలిటీ వారో, ఎంఎల్ఏ నో లేదా ఇంకెవరో చర్యలు తీసుకుని కట్టడి చేయాల్సినంత అవసరం ఉండకూడదు. ఎవరికివారు పౌరులుగా మన బాధ్యతలేమిటో గుర్తెరిగి ఒకరితో చెప్పించుకోకుండా, వారంతట వారుగా ఆక్రమణలనుంచి స్వఛ్ఛదంగా తొలగిపోవాలి. లేకపోతే మనమేదో ఆక్రమించుకుని లాభపడుతున్నామనుకుంటే అది భ్రమ మాత్రమే. మన ఆత్మని మనమే వంచించుకుంటున్నాం. అందుకే ఇది ఆత్మవినాశనమవుతుంది. ఆ ఆత్మవినాశనం ద్వారా అరాచకం పుడుతుంది. అది అందరితో పాటు ఆక్రమణదారుల్నీ ఏదో ఓనాడు దహించివేస్తుంది. కాబట్టి "ఆత్మవినాశపు అరాచకం" ఎవరికీ కూడదు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో..... అభ్యర్థులకు రిజర్వేషన్ల గండం

(మొదటి పేజీ తరువాయి..)

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ముందు రిజర్వేషన్ల ప్రక్రియను ముందుకు తీసుకొచ్చింది. దీంతో స్థానిక సంస్థల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలుగా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్న అభ్యర్థులను రిజర్వేషన్ల ప్రక్రియ కలవరపెడుతుంది.... మొన్నటి వరకు గతంలో మాదిరిగానే రిజర్వేషన్లు కొనసాగుతాయనే నమ్మకంతో పోటీ చేదల్చుకున్న అభ్యర్థులు పథకం ప్రకారం అడుగులు వేశారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రక్రియను ప్రారంభించడం పూర్తయిన వెంటనే రిజర్వేషన్లను అమలు చేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి స్థానాల్లో రిజర్వేషన్ల మార్పు తప్పనిసరిగా జరగనుంది. దీంతో అప్పటివరకు పోటీ చేద్దామనుకున్న అభ్యర్థుల్లో అయోమయం నెలకొంది. దీనికి తోడు రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీలకు రిజర్వేషన్ల శాతం పెరిగే అవకాశం ఉంది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా ప్రభుత్వం ఎన్నికలకు ముందుకు వెళితే రిజర్వేషన్ల స్థానాల్లో మార్పు తప్పనిసరి అవుతుంది. రిజర్వేషన్ల ప్రక్రియ స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావహులకు అడ్డంకిగా నిలిచింది అనటంలో సందేహం లేదు. గ్రామపంచాయతీలో సర్పంచులుగా ఎంపీటీసీలుగా జెడ్పిటిసిలుగా పోటీ చేద్దామనుకున్న అభ్యర్థుల పరిస్థితి గందరగోళంగా మారింది. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో 7 మండలాలు, 2 మున్సిపాలిటీలు ఉన్నాయి. హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో 28 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 15 కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. ఇక పాలకవీడు మండలంలో 22 గ్రామపంచాయతీ స్థానాలు 7 ఎంపీటీసీ స్థానాలు, నేరేడుచర్ల మండలంలో 16 గ్రామపంచాయతీ స్థానాలు 7 ఎంపీటీసీ స్థానాలు, గరిడేపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలు స్థానాలు 16 ఎంపీటీసీ స్థానాలు, హుజూర్నగర్ మండలంలో 11 గ్రామపంచాయతీ స్థానాలు 7 ఎంపీటీసీ స్థానాలు, మఠంపల్లి మండలంలో 29 గ్రామపంచాయతీ స్థానాలు 14 ఎంపీటీసీ స్థానాలు, మేళ్లచెరువు మండలంలో 16 గ్రామపంచాయతీ స్థానాలు 12 ఎంపీటీసీ స్థానాలు, చింతలపాలెం మండలంలో చింతలపాలెం 16 గ్రామపంచాయతీ స్థానాలు 9 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఇవి కాక 7 మండలాలకు 7 జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. ప్రధానంగా గ్రామపంచాయతీ సర్పంచులు గా పోటీ చేసేందుకు అనేకమంది ఆశావాహులు గత ఏడాది నుంచి వ్యక్తిగత ప్రచారాలు మిత్రులతో సమావేశాలు అనుచరులతో దావతులు లాంటివి చేసుకుంటూ ఒక పథకం ప్రకారం ప్రణాళిక ద్వారా ముందుకెళ్తున్నారు. గత నెల ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియ అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడంతో ఆశావహులంతా ఒక్కసారిగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లారు. ఇక వ్యక్తిగత ప్రచారాలకు బ్రేక్ పడగా, మిత్రులతో సమావేశాలు లేవు.... అనుచరులతో దావతులు లేవు..... గ్రామ పంచాయతీల పరిధిలో ఒక్కసారిగా స్థానిక సంస్థల ఎన్నికల ఏ వేడి తగ్గిందనే చెప్పవచ్చు. రిజర్వేషన్ల ప్రక్రియ అనంతరం ఏ గ్రామ పంచాయతీకి ఏ రిజర్వేషన్ కేటాయిస్తారో తెలియదు కాబట్టి పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు అంతా రిజర్వేషన్ల జాబితా కోసం ఎదురుచూస్తున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి కనిపించిన గత నెల రోజుల నుంచి మాత్రం ఎలాంటి ఎన్నికల సందడి కనిపించకపోవడం రిజర్వేషన్ల ప్రక్రియ స్థానిక సంస్థల ఎన్నికలపై ఎంత ప్రభావం చూపుతుందో ఇట్టే అర్థమవుతుంది. రిజర్వేషన్లు పోటీ చేసే అభ్యర్థులకు ఎవరికి వరిస్తుందో ఎవరిని కరుణిస్తుందో అని చర్చ మాత్రం జోరుగా గ్రామాల్లో జరుగుతుంది. ఇక రాజకీయ పార్టీల అనుచర వర్గాలు పోటీ చేయాలనుకున్న అభ్యర్థికి సంబంధించిన మిత్ర బృందాలు రిజర్వేషన్ల ప్రక్రియ మాకు సంతోషం లేకుండా చేశాయని అభిప్రాయాలను వ్యక్తం చేయడం విశేషం. ఎందుకంటే రిజర్వేషన్ల ప్రక్రియ లేకుంటే ఇప్పటివరకు రోజు ఉదయం పూట రాజకీయ చర్చలు, రాత్రిపూట దావతులు జరిగాయని రిజర్వేషన్ల పేరుతో ఇవన్నీ దూరమయ్యాయనే అభిప్రాయాలను స్థానికులు వ్యక్తం చేయడం గమనార్హం. మొత్తానికి కొద్ది రోజుల్లో రిజర్వేషన్ల కేటాయింపులు జరిగే అవకాశం ఉండటంతో ఆ రిజర్వేషన్లు పోటీ చేసే అభ్యర్థులకు ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సి ఉంది.

# క్షుద్ర పూజలు కలకలం

*మోటకొండూర్ మార్చి 14 ప్రభాత వార్త*



మండల పరిధిలోని ముత్తి రెడ్డి గూడెం గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం చోటుచేసుకుంది అయ్యప్ప టెంట్ హౌజ్ ఆవరణలో శుక్రవారం క్షుద్ర పూజల కలకలం రేగింది, గుర్తు తెలియని వ్యక్తి ఒకఎర్ర బట్ట లో పసుపు ఉల్లిపాయ, ఎల్లిగడ్డ, కాటన్, అగరుబత్తి లాంటి పదార్థాలు ఒక మూటలో కట్టి టెంట్ హౌజ్ ముందూ వేసి వెళ్ళిపోయారు. విషయం గమనించిన టెంట్ హౌజ్ యజమాని వెంకన్న వెళ్లి చూడగా ఒక ఆరెంజ్ కలర్ బట్టలో ఏళ్ళిగడ్డ,అగర్ బత్తి,పసుపు,ఒక పేపర్, పత్తి ఉన్నాయి,వెంటనే అతడు స్థానికులకు, పోలీసు వారికి సమాచారం అందించాడు,అయితె ఈ ఘటన సుమారుగా శుక్రవారం 3 నుండి 4 గంటల మధ్యన జరిగివుంటుందని స్థానికులు తెలుపగా అంతకు ముందు ఉదయం 9 గంటల సమయంలో టెంట్ హౌజ్ పక్కన ఇంటి ముందూ ఒక కొబ్బరికాయ,నిమ్మకాయలు పసుపు కుంకుమ వేసి వదిలి వెళ్ళారు.అధి జరిగిన కొద్ది గంటల్లోనే ఈ ఘటన జరగడంతో అందరు ఆశ్చర్య పోతున్నారు



.అలాగే రెండు రోజుల ముందు టెంట్ ముందు నిమ్మకాయలు కూడా వేసి వెళ్లారని, తరువాతా టెంట్ హౌజ్ లో రెండు టెంట్ లు మరియు ఒక ఫర్నిచర్ తగలబడి పోయాయని టెంట్ హౌజ్ యజమాని గాధగాని వెంకన్న మీడియాకు తెలిపారు . ఈ ఘాతుకానికి పాల్పడిన వ్యక్తి ఒక పేపర్ పై ఒక పేరు రాసి నేనే కావాలని చేశాను అని రాయడంతో ఇంకా ఘటన చర్చ కు దారి తీసింది.పేపర్ లో ఉన్న పెరు ఉన్న వ్యక్తి గ్రామస్థుడే కావడంతో గ్రామస్తులు అతన్ని పిలిచి అడగ్గా నాకు ఏమీ తెలియదని చెప్పడంతో ఎవరో కావాలని విషయాన్ని దారి తప్పించడానికి అల చేశారా లేదా నిజం ఎంటి అని పోలీసు విచారణలో తేల్చాల్సి ఉంది.పేపర్ లో పెరు ఉన్న వ్యక్తికి అస్సలు రాయడం కూడా రాదని అతని కుటుంబ సభ్యులు మిడియా కు తెలిపారు .ఇవన్నీ పరిణామాలు బట్టి చూస్తే ఇదంతా ఎవరో కావాలని చేశారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ఉపేందర్ యాదవ్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు ,దర్యాప్తు చెసి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

*దేవరకొండ, మార్చి 14, ప్రభాతవార్త:*



పట్టణంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో గురువారం రాత్రి 12 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లుగా సిఐ నరసింహులు శుక్రవారం తెలిపారు. కొంతమంది ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న సిఐ వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు. మృతుడు చామన చాయ రంగు, 5.7 పొడవు, నల్లగా ఉండి తెల్ల గడ్డంతో ఉన్నాడని, వయస్సు సుమారుగా 45 సంవత్సరాలు ఉండవచ్చు అని తెలిపారు. మృతిని దగ్గర ఉన్న ఓటర్ కార్డు మీద పేరు అమిత్ పహాన్ 27 సంవత్సరాలు వెస్ట్ బెంగాల్ అని ఉందన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మార్చురీలో భద్రపరిచామని, మృతుని వివరాలు తెలిసినవారు సీఐ దేవరకొండ 8712670154, ఎస్సై దేవరకొండ 8712594598 నెంబర్లకు ఫోన్ చేయాలని సిఐ నరసింహులు కోరారు.

# వృద్ధురాలి బలవన్మరణం

*చిట్యాల రూరల్, మార్చ్ 14, ప్రభాతవార్త :*

అనారోగ్య సమస్యలు తాళలేక ఓ వృద్ధురాలు బలవన్మరణానికి పాల్పడిన ఘటన చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. వనిపాకల గ్రామానికి చెందిన జటంగి మల్లమ్మ (75) గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. శుక్రవారం ఉదయం తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న మల్లమ్మ కడుపునొప్పి భరించలేక ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని బలవన్మరణానికి యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసు పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మల్లమ్మ మృతి చెందారు. మృతురాలి కుమారుడు సోమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్

అంకతి సత్యం

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి|** నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో పురాతన దేవాలయమైన అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి గౌరవ అతిథిగా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంక సత్యం పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ని రథోత్సవంలో పాల్గొని పల్లకిని మోశారు. వేద పండితులు, ఆలయ నిర్వాహకులు, పూర్ణకుంభంతో కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్నారు. మహా అన్నదానం లో మండలంలోని భక్తులు



అత్యధికంగా సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ ఎడవల్లి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య, మాజీ ఎంపిటిసి కంచి పాపయ్య, దారం యాదగిరి, కోట్ల సైదులు, దారం యాదగిరి, గణపురం సత్యనారాయణ, మర్రి శ్రీను, తాడూరు లక్ష్మయ్య, గూడపూరి శ్రీను, దారం నాగార్జున, వీరేశం, గుండెబోయిన లక్ష్మయ్య, చరక శ్రీను, ప్రతాపురం రామాచార్యులు వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికం

**ప్రభుత్వ దుర్నీతిపై బయట ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్నారు**

**అసెంబ్లీలో నిలదీస్తే సభ నుంచి గెంటేస్తున్నారు**

**సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు**

**దేవరకొండ, మార్చి 14, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ వేటు వేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. బడ్జెట్ సమావేశాలు ముగిసేంత వరకు సభ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పిలుపుమేరకు పట్టణంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అధికార అహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రభుత్వ దుర్నీతిపై బయట ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైళ్ల పాలు చేస్తున్నారని, అసెంబ్లీలో నిలదీస్తే సభ నుంచి గెంటేస్తున్నారని తమ ఆందోళన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డి కి మాట్లాడేందుకు అవకాశం, ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షానికి మైక్ ఇవ్వకుండా ప్రజల పక్షాన పోరాడే వారి గొంతు నొక్కడమే ఇందిరమా రాజ్యమా అని నిలదీశారు. సభలో మాట్లాడేందుకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వ బండారం బయట పడుతుందనే భయంతోనే ఇలాంటి అక్రమ నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నొక్కింది బీఆర్ఎస్ సభ్యుల గొంతు కాదని తెలంగాణ రాష్ట్ర ప్రజల గొంతు అని మండిపడ్డారు. స్పీకర్ పై జగదీశ్ రెడ్డి ఏక వచనం వాడకపోయినా వాడారని సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. జగదీశ్ రెడ్డి రైతులు,ప్రజల పక్షాన ప్రశ్నిస్తే ఓర్వలేకనే కుట్ర పూరితంగా గొంతు నొక్కింది అన్నారు. సభ అందరికీ సమానమని ప్రజల తరపున ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఉందని ఆ అవకాశాన్ని ఇవ్వాలని జగదీశ్ రెడ్డి స్పీకర్ ను కోరిందు తప్ప ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం



చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను ఎండగడుతూ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని వారు తెలిపారు. ప్రజా కోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదని, అన్ని వర్గాల ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వారు హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో మంత్రి శ్రీధర్ బాబు యాక్షన్ నడుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి కృష్ణ, రామావత్ రమేష్ నాయక్, కేతావత్ రవీందర్, పొట్ట మధు,చంద్రమోళి, మైనంపల్లి ప్రవీణ్, ఎస్.కె జామీర్ బాబా, ఖాదర్ బాబా, లక్ష్మణ్, బాబా, పులిజాల జానీ, పిల్లి పరమేష్, పంది హరికృష్ణ, గుండాల వెంకట్, గణేష్, గోపి, శ్రీను, జాఫర్, శోభన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలి సంబరాలు

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 14:*



అనుముల మండలంలోని గ్రామాల్లో, హాలియా మున్సిపాలిటీలో హోలీ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కుల మతాలకతీతంగా, పార్టీలక తీతంగా హోలీ వేడుకలను యువకులు, చిన్నారులు, పెద్దలు రంగులు చల్లుకుంటూ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అదే విధంగా హాలియా మున్సిపాలిటీలోని సాయి ప్రతాప్ నగర్ లో మహిళలు హోలీ వేడుకలు ఉత్సాహంగా పాల్గొని రంగులు చల్లుకున్నారు. కొత్తపల్లి గ్రామంలో యువకులు, పెద్దలు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు చేస్తూ హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై సతీష్ రెడ్డి అలుగుల బ్రహ్మానంద రెడ్డి ఉడుతూరు కోటిరెడ్డి పంగ లక్ష్మణ్ కోట నాగిరెడ్డి ఉడుతూరు భాస్కర్ రెడ్డి అలుగుల రామాంజిరెడ్డి ఉడుతూరు జాన్ రెడ్డి ఉడుతూరు రవీందర్ రెడ్డి బస్సు రవీందర్ రెడ్డి అలుగుల చిన బ్రహ్మానంద రెడ్డి పల్లె సుధాకర్ రెడ్డి తిరుమల శ్రీను పోలేపల్లి మహేష్ నగేష్ అజయ్ మల్లికంటి వెంకటేశ్వర్లు ఆవుల గోవిందు ఆవుల నాగరాజు సాయిప్రతాప్ నగర్ మహిళా కమిటీ సభ్యులు చెన్ను రాజేశ్వరి, ఆదిముల జ్యోతి, స్వాతి, కత్తి కల్పన, రీక్కల వసంత, వద్దిరెడ్డి నాగవేణి, పెనుగొండ అరుణ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



# ఘనంగా హోళీ సంబరాలు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 14** నక్కలపల్లి గ్రామంలో హోళీ పండుగ సంబరాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాషపాక రవికుమార్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి.యువత అందరు హోళీ రంగులతో ఒకరికొకరు చల్లుకొని కులమతాలకు అతీతంగా గడిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి బాషపాక రవికుమార్,చిల్ల బిక్షం,బాషపాక రవి, కుమార్, చంద్రశేఖర్, పల్లపు సైదులు, శంకర్, సతీష్,వెంకన్న, నరేష్,పాల్గొన్నారు



# మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



*మునగాల మార్చి 14 ప్రభాతవార్త*

మునగాల మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల పరిధిలో కలకోవ గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు, వాగ్దానాలు ప్రజలకు ఇచ్చి, ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను వాగ్దానాలను అమలు చేయడం లేదని అన్నారు. అర్హులైన పేదలకి ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ తో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డులు, వితంతువు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు.మండలంలోని పలు గ్రామాలలో ఎండి పోయిన వరి పంట పొలాలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలన్నారు. రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరినారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. లేనియెడల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, వెంకట కోటమ్మ, గ్రామ శాఖ కార్యదర్శి జ్యోతి బాబు, పలువురు రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న వరి పైర్లు

*నడిగూడెం, మార్చి 14, ప్రభాతవార్త:*

మండలంలో వ్యవసాయ బావులు బోర్ల కింద సాగుచేసిన వరి పైర్లు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ నీటిమట్టం అడుగంటింది. దీంతో బోర్లు బావుల్లో నీటిమట్టం తగ్గింది. పొలాలకు నీరు సక్రమంగా అందకపోవడంతో ఎండిపోతున్నాయి. దీనికి తోడు వాతావరణంలో మార్పు కారణంగా వరి పైర్లకు పలు రకాల తెగుళ్ల సోకాయి. అగ్గి, దోమపోటు తదితర తెగుళ్ల సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, కరివిరాల, చెన్నకేశవపురం తదితర గ్రామాలలో వరి పైర్లకుతెగుళ్ల సోకాయి. పంట చేతికొచ్చే సమయానికి తెగుళ్ల సోకడంతో నివారణ చర్యలు చేపట్టారు. అయినప్పటికీ తెగుళ్లఅదుపులోకి రావడం లేదు. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందు లు పిచికారి చేస్తున్నారు. దీంతో పెట్టుబడి పెరుగుతుందని రైతులు అంటున్నారు. మరో నెల రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్నాయి. ఈలోపు తెగుళ్ల నివారణపై రైతులు దృష్టి సారించి అధిక దిగుబడి సాధించేందుకు కృషి చేస్తున్నారు.

# కన్నుల పండుగగా స్వామి కళ్యాణం

*మునగాల మార్చి 14 ప్రభాతవార్త*



కన్నుల పండుగ గా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణాన్ని గురువారం రాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహస్వామి చెంచులక్ష్మి రాజ్యలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలను పల్లకిలో ఏర్పాటుచేసి డోలు సన్నాయి వాయిదాలు, కాగడాల దీపోత్సవాలతో ఆలయ అర్చకులు వేదమంత్రోత్స వాలతో అంగరంగ వైభవంగా కనుల పండువగా నిర్వహించారు.అనంతరం స్వామివారి అమ్మవార్లకు కళ్యాణాన్ని జరిపించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం విద్యుత్ అలంకరణలతో అపురూపంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం గురు కాకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణాన్ని తిలకించి వచ్చిన భక్తులు తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సారిక చిన్నరామయ్య ఆలయ అర్చకులు చిలవూరి రామకృష్ణ చార్యులు మేడ్చల్ జిల్లా డీసీపీ సంధ్యాల. కోటిరెడ్డి దంపతులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ఎలక నరేందర్ రెడ్డి వరికల రమేష్ చంద్రయ్య అధిక సంఖ్యలో

# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



*నడిగూడెం, మార్చి 14,*

ప్రభాతవార్త:మండలం లోని రామాపురం, రెవెన్యూ పరిధిలో ఉన్న 190 సర్వే నెంబర్లో గుట్టపై వేంచేసి ఉన్న, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం ,వేద పండితుల సాక్షి గా, భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. రామాపురం , కృష్ణానగర్ , బరాకత్ గూడెం,చెందిన భక్తులు కమిటీగా ఏర్పడి దాతల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించారు. రామాపురం, ఈకే పేట ,కృష్ణానగర్, బారాకత్ గూడెం, ముకుందాపురం, తెల్లబల్లి ,ఈకే పేట, పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు , ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు. కళ్యాణం సందర్భంగా పలువురు దంపతులు పీటలపై వేద పండితులు అయిన బుచ్చి రామయ్య, కిరణ్ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు కళ్యాణాన్ని భక్తులు కన్నుల విందుగా అనంతరం భక్తుల సహకారంతో, కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలను ముగి సాయి.

# మిత్రమండలి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*కోదాడ, మార్చి 14, ప్రభాతవార్త:*



ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని మాజీ డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. శుక్రవారం పట్టణం లోని పబ్లిక్ క్లబ్ లో మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న బాలే బోయిన పుల్లయ్య గౌడ్ కూతురు ఉమా కు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిత్ర మండలి సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో ఉండి ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆర్థిక సహాయం అందజేయుటకు మిత్రమండలి సభ్యులు 10000, డాక్టర్ సుభాష్ చంద్రబోస్ 5000, కొల్లు వెంకటగిరి 5000 రూపాయలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల సీతారామయ్య, మేకల వెంకట్రావు, సత్య బాబు, శ్రీనివాసరావు, నరసయ్య, రామారావు,క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబు, ఒరుగంటి రవి, లింగారెడ్డి,తీగల కరుణాకర్, రామారావు, నల్లూరి రవి,నెల్లూరి వెంకటేశ్వర్లు, పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ రంగుల పండగ.



*కోదాడ, మార్చి 14, ప్రభాతవార్త:*

శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా పట్టణంలో యువకులు, విద్యార్థులు మహిళలు రంగుల పండుగను ఆనందోత్సా హాల నడుమ జరుపుకున్నారు. శుక్రవారం ఉదయము నుండే యువకులు యువతులు విద్యార్థులు తమ తమ స్నేహితులతో కలిసి ఒకరి ఇంటికి ఒకరు వెళ్లి స్నేహితులపై రంగులు చల్లుతూ హోలీ పండుగను నిర్వహించుకున్నారు జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు గరినె ఉమా శ్రీధర్ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి హోలీ పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు అపార్ట్మెంట్లో తోటి మహిళలతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు ఈ సందర్భంగా ఉమా శ్రీ ధర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ పండుగకు ప్రధాన కారణమని అన్నారు ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. నయా నగర్, భవాని నగర్, శ్రీమన్నారాయణ కాలనీ , ఉత్తమ్ పద్మావతి నగర్ లలో ప్రజలు హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి శ్రీదేవి గరినే అనుపమ, అనసూర్య అమ్మమ్మ, అరుణ, నాగలక్ష్మి శ్రీ, నందిని, పుష్ప, మానస, కవిత, లక్ష్మి శ్రీ అశ్విని, ఆశ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# ఇరుకు రోడ్డు రాకపోకలకు ఇబ్బందులు

*చిలుకూరు మార్చి 14*



చిలుకూరు మండల కేంద్రం నుండి పురం గ్రామానికి వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు రహదారి ఇరువక్కల ఆక్రమణకు గురికావడంతో ఎదురెదురుగా రెండు వాహనాలు వస్తే ఇబ్బందులు తలెత్తుతున్నాయి దీనికి తోడు రోడ్డు ఇరువక్కల ఏ పుగా పెరిగిన చెట్లు. మూలమలుపులు ఉండడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి యాసంగి సీజన్ కావడంతో వరి కోత మిషన్లు ట్రాక్టర్లు ఎదురెదురుగా వస్తే ఒక వాహనం వెనక్కి పోవాల్సిందే ద్విచక్ర వాహనాలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఈ రోడ్డు వెంట చిలుకూరు రామాపురం గ్రామాలకు చెందిన రైతుల పొలాలు ఉన్నాయి ఈ రోడ్డు నుంచి కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి విజయవాడ హైదరాబాదుకు కూడా వెళ్లవచ్చు ఈ రోడ్డును డబుల్ లేనుగా మార్చి ఇబ్బందులు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు

# మండలంలో ఘనంగా హోలీ సంబరాలు

*చిలుకూరు మార్చి 14 ప్రభాతవార్త*

చిలుకూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో చిన్న పెద్దలు యువతి యువకులు ప్రజలు హుషారుతో కేరింతలు కొడుతూ ఆనంద ఆనందోత్స వాలతో ఒకరికి ఒకరు రంగులు జల్లుకుంటూ హోలీ సంబరాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు రంగుల పండుగ హోలీ సందర్భంగా తహసిల్దార్ ధృవకుమార్ ఎంపీడీవో గిరిబాబు ఎస్సై రాంబాబు ఎంఈఓ గురవయ్య హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలో ఘనంగా హోలీ



*నడిగూడెం, మార్చి 14, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో హోలీ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, కరివిరాల, రామాపురం, రత్నవరం, శ్రీరంగాపురం, రామచంద్రాపురం తదితర గ్రామాలలో వేడుకలు జరిగాయి. పిల్లలు పెద్దలు వేడుకల్లో పాల్గొన్నారు. హోలీ ప్రాధాన్యతను తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిఘా ఉంచారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు యువకులు, పెద్దలు హోలీ ఆడారు.

# నేడు విద్యుత్ అంతరాయం

*మునగాల మార్చి 14 ప్రభాతవార్త*

రేపాల సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు ఏ ఈ వికాస్ తెలిపారు. శనివారం నాడు రేపాల సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1: 00 వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. రేపాల, విజయరాఘవపురం, కలకోవ, జగన్నాధపురం, సీతానగరం , నరసింహులగూడెం గ్రామాలకు వ్యవసాయానికి విద్యుత్ అంతరాయం ఉన్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నేటి నుంచి ఒంటి పూట బడులు

*నడిగూడెం, మార్చి 14, ప్రభాతవార్త:*

నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలకు వంటి పూట బడులు నిర్వహించనున్నారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు వంటి పూట పాఠశాలలు కొనసాగుతాయి. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12. 30 గంటల వరకు పనిచేస్తాయి. మధ్యాహ్న భోజనం విద్యార్థులు తిని గృహాలకు వెళ్తారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. టైం టేబుల్ కూడా ప్రకటించారు. టైం టేబుల్ ప్రకారం తరగతులను నిర్వహించాల్సి ఉంటుంది.

# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

మోత్కూర్ మార్చి 14 ప్రభాతవార్త



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం లో శుక్రవారం తెల్లవారుజామున శివపార్వతుల కళ్యాణం భక్తులు కన్నుల పండుగగా నిర్వహించారు గురువారం రాత్రి శోభాయానంగా శివపార్వతులు విగ్రహాలను పల్లకిలో రాత్రి పది గంటల నుండి గ్రామ పురవీధుల గుండా ఊరేగించుకుంటూ చిరుతభజనలు భక్తుల కోలాటాలు శివనామ స్మర్న ంతో స్మరించుకుంటూ ఘన ంగా ఊరేగించారు గురువారం రాత్రి 12 గంటలకు మున్సిపాలిటీ కారా ్యలయం వద్ద కాముని మంటలను శివపార్వతుల విగ్రహ ాలతో దాటుకుంటూ తెల్లవారుజామున ఆలయ ప్రాంగణంలోకి శివపార్వతులను తీసుకొని వచ్చారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ మండపంలో గ్రామ పుర ప్రముఖులు పెద్దలు ప్రత్యేకమైన జంటలు కుటుంబ సమేతంగా శివపార్వతుల కళ్యాణానికి పుస్తె మట్టలు తలంబ్రాలు అక్షి ంతలు పసుపు కుంకుమలతో పూలతో శివపార్వతుల కళ్యాణాన్ని పూజారి పారునంది లక్ష ్మణ పంతులు



హరిబాబు రాజ లింగం ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా కళ్యాణాన్ని జరిపించారు ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ గుండెగోని రామచంద్ర గౌడ్ మంజుల దంపతులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు భక్తులు ప్రముఖ వ్యాపారవేత్తలు బుస శ్రీను మాజీ కోఆప్షన్ సభ్యులు గనగా న నరసింహ మెట్టు మంగేష్ గణేషు సోమ వెంకన్న మిట్టపెల్లి నాగేష్ బయ్యని రాజు బుస రవి దేవస్థాన కమిటీ కార్యవర్గం బయ్యని రాజు బుర్ర యాదయ్య కోల శ్రీను మోరిగాల శీను మొరిగాల రాజయ్య కోమటి మచ్చగిరి పట్టురి అంజయ్య బీసీ యాదగిరి మొరిగల శీను లోడే యాదగిరి పుర ప్రముఖులు భక్తులు అశేష భక్తజనంతో ఆలయ చుట్టూ ప్రదక్షి ణ అనంతరం శివ పార్వతులు ఆలయంలో ప్రవేశింపజేశారు

# భువనగిరి వార్త



## సాయి కృష్ణ పరీక్ష రాస్తే విజయమే

మోత్కూర్ మార్చి 14 ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన సాయి కృష్ణారెడ్డి రాష్ట్ర 11వ ర్యాంకు సాధించి హౌరా అనిపించుకున్నారు శుక్రవారం విడుదలైన గ్రూప్ త్రీ పరీక్ష ఫలితాలలో సత్తా చాటి రాష్ట్రంలోనే 29వ ర్యాంకు సాధించి మనలను పొందాడు ఈ ఫలితంతో సాయి కృష్ణ గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ ఉద్యోగాలు సాధించినట్లు అయింది గ్రూప్ ఫోన్ లో 900 మార్కులకు గాను 446 మార్కులు సాధించినట్లు తెలుపుతూ ఏదో ఒక సర్వీస్ వచ్చే అవకాశం ఉన్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు సాయి కృష్ణ రెడ్డి వరుస విజయాలు పట్ల తల్లిదండ్రులు స్థానికులు హర్ష వ్యక్తం చేశారు

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర నిత్య కళ్యాణోత్సవం

భువనగిరి రూరల్ మార్చి 14 ప్రభాతవార్త

:క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం ఫాల్గుణ మాసం శుక్ల పక్షము శిశిర ఋతువు పౌర్ణమి , శుక్రవారము కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి వేకువ జామున సుప్రభాత సేవతో ప్రారంభమై స్వామి.వారికి నిత్యారాధన వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చి మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించి జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించి స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి



ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన నిర్వహించారు. అన్నప్రసాద వితరణలో భాగంగా శుక్రవారం సుమారు 3 వేలకు పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.

## ఆనందోత్సవాలతో హోలీ సంబరాలు

ఆత్మకూరు(ఎం) మార్చి 14 ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాలలో హోలీ వేడుకలను యువత, మహిళలు చిన్న పెద్ద అందరూ కలిసి హోలీ వేడుకల సంబరాలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. శుక్రవారం హోలీ వేడుకలను పురస్కరించుకొని ఉదయం నుంచే ఉత్సాహంతో అన్ని వర్గాల ప్రజలు రంగులు తీసుకొని వీధిలోకి వచ్చి రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. చిన్నారులు, పెద్దలు రంగులు పూసుకుంటూ కేరింతలు కొడుతూ జోష్ లో మునిగితేలారు. పండగా సందర్భంగా పట్టణంలోని వ్యాపార సముదాయాలు మూసి ఉండడంతో ప్రధాన రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి.

# గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

అడ్డగూడూరు, మార్చి 14 ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మనాయికుంఎక్స్ రోడ్ నుండి రోడ్డు గట్టుసింగారం, ధర్మారం, కోటమర్తి గ్రామాల మీదగా చిర్రగూడూరు స్టేజి వద్ద తొర్రూర్ వలిగొండ జాతీయ రహదారి కలుపుతూ 9కిలోమీటర్ల మేరకు రూ.9కోట్ల సిఆర్ఆర్ నిధులతో మంజూరైన బీటీ రోడ్డును శుక్రవారం మనాయికుంట వద్ద ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమయ్య, పాశం సత్యనారాయణ, మంటిపల్లి గంగయ్య,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుని మాతృవియోగం

మోత్కూర్ మార్చి 14 ప్రభాతవార్త



మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ మధుసూదన్ యాదవ్ తల్లి గూడ యాదమ్మ శుక్రవారం అనారోగ్య కారణంగా మరణించారు విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంబిజెపి. యాదాద్రి జిల్లా కోశాధికారి గుజ్జా సోమ నర్సయ్య జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ పోచం సోమయ్య కూరాకుల వెంకన్న మోత్కూరు మండల ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేశం మండల నాయకులు పైళ్ల సతీష్ పనకబండ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబొగుల వెంకటేష్ దత్తప్పగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపులా మల్లేశ్ బత్తిని సతీష్ నర్సింగ్ మహేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆనందాల కేళీ హోళీ సంబరాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 14




నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో హోళీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.కులమతాలకు అతీతంగా జరుపుకునే హోళీ పండుగ శాంతి సౌభ్రాతృత్వాలకు ప్రతీక అని నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య అన్నారు.శుక్రవరాం పట్టణ కేంద్రంలో జరిగిన హోలీ సంబరాలలో ఆయన పాల్గొని పట్టణవాసులతో కలిసి రంగుల పండుగలను కన్నులపండుగగా జరుపుకున్నారు.మండల ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు దూదిమెట్ల వెంకన్న, తెలుసూరి నర్సింహ్మా, చిలుక శ్రీను, బొబ్బలి మధు, జాల శివ,బోడ చంద్రశేఖర్, ముక్కిరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన దూది రాజు

మర్రిగూడ,14మార్చి,(ప్రభాతవార్త):



నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా దూది రాజు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సిఐ నవీన్ కుమార్ ఉన్నతాది కారుల ఆదేశాల మేరకు హైద్రాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన సర్వీస్‌లో సర్కిల్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధి నిర్వహనలో పోలీస్ ప్రముఖ పాత్ర పోషించారు. నల్లగొండ జిల్లా కేంద్రంనుండి బదిలీపై దూది రాజు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. అయితే ఆయన గత 8 సంవత్సరాల క్రితం మర్రిగూడ ఎస్ఐగా విధులు నిర్వహించి, అనంతరం నాంపల్లి సిఐగా ఇక్కడికి రావడం, చింతపల్లి, నాంపల్లి, మర్రిగూడ మండలాల ప్రజలకు సుపరిచితులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు, ఫిర్యాదిదారులు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమవంతుగా న్యాయం చేకూర్చేవిదంగా చట్టపరిధిలో సహకారం పొందాలని సర్కిల్ పరిధిలోని ప్రజలకు సూచించారు. అంతకుముందుగా సిఐలు నవీన్‌కుమార్‌కు, డి.రాజులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చండూరులో ఘనంగా హోలీ వేడుకలు


చండూరు,14మార్చి,(ప్రభాతవార్త):



చండూరు మండల కేంద్రంలో హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. యువత పెద్ద చిన్నా తేడా లేకుండా అందరూ ఆనందోత్స వాలమధ్య ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందరూ పరస్పరం రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిద పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, పలువురు ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## చిన్నారి విద్యార్థులు ఉపాధ్యాయులైనవేళ..

మర్రిగూడ,14మార్చి,(ప్రభాతవార్త):



మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామం చీకటిమల్ల భారతమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఉదయం నుండి సాయంత్రంవరకు క్రమశిక్షణ పద్ధతిలో ఉపాధ్యాయులు నిర్వహించే వ్యవహారశైలిలో చిన్నారులు ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల వేషధారణలో పలువురిని అలరింపజేశారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు బహుమతుల ప్రధానాన్ని పాఠశాల నిర్వహణ సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు కలెక్టర్‌గా ముదం ఆల్కానందు, డిఈవోగా ఆర్.తేజ, ఎంఈవోగా సుస్మిత, ప్రధానోపాధ్యాయులుగా నిక్షిత, అదేవిదంగా ప్రజా ప్రతినిధులుగా తమ వేషధారణలో పాల్గొని ఆహుతులను అలరింపజేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ బీరం శ్రీనివాస్‌రెడ్డి టీచర్లు ,అండాలు, మమత, పుష్పలత స్వాతి ,విజయ పాల్గొని విజవంతం చేశారు.

## సంతోషాలతో హోలీ సంబరాలు

చండూరు,14మార్చి,(ప్రభాతవార్త):



చండూరు పట్టణంలో గల వాకర్స్ కమిటి అధ్యక్షులు, ఆర్ఎంపిల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నర్సింహ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాకర్స్ కమిటీ సభ్యులు ఒకరికొకరు రంగులు రంగుల పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ కమిటీ ఉపాధ్యక్షులు బోయపల్లి హనుమంత్‌గౌడ్, ఆర్యవైశ్య మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్, కేసాని కరుణాకర్‌రెడ్డి, పందుల సత్యం గౌడ్, మాదగోని ప్రతాప్‌గౌడ్, మొండికత్తి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నీలకంఠ రామస్వామి రథోత్సవం

మర్రిగూడ,14మార్చి,(ప్రభాతవార్త):



మండలంలోని శివన్నగూడ గ్రామం శ్రీ నీలకంఠ రామస్వామి రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాలలోని భక్తులు స్వామివారికి కానుకలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి దీవెనలు పొందారు. పాల్గొన్న ప్రతి ఒక్కరూ పరస్పరం సన్మానించుకున్నారు. అనంతరం అందరూ కలిసి ఈవో జయరామయ్య, చైర్మన్ రాపోలు యాదగిరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాపోలు యాదగిరి, ఎండోమెంట్ అధికారి జయరాం, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీంద్రరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్యాల రంగారెడ్డి, నరసింహ, యాదయ్యచారి, నేర్లకంటి శ్రీనివాస్, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## విచిత్ర వేషధారణతో పండుగ సంబరాలు



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 14** రంగులకేళి హోలీ సంబరాలను రకరకాలుగా తమ సాంప్రదాలకు అనుగుణంగా జరుపుకున్నారు మండల ప్రజలు. మండలంలోని హోలీయాదనరులు హోళీకి ప్రతీకగా తమ సాంప్రదాయాలకు అనుగుణంగా విచిత్ర వేషధారణతో పండుగ ప్రాముఖ్యతను తెలుపుతూ గ్రామప్రజలను అలరిస్తూ తమ ముందు తరాలవారికి వారి సంస్కృతిని పరిచయం చేశారు. అందరు సంతోషంగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని రంగులు చల్లుకుని సంబరాలను నిర్వహించుకున్నారు.




## ఘనంగా ప్రపంచ కిడ్నీ డేను జరుపుకున్న సిబ్బంది

మర్రిగూడ,14మార్చి,(ప్రభాతవార్త):



మర్రిగూడ దయాలసిస్ విభాగం ప్రపంచ కిడ్నీడే సందర్భంగా మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కిడ్నీ బాధితుల సమక్షంలో కేక్ కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ హాస్పిటల్స్ సూపరిండెంట్ శంకర్‌నాయక్, హెడ్ సిస్టర్ మంజుల, దయాలసిస్ ఇన్చార్జ్ గౌతమి, డిఈఓ సంధ్య, ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదగిరి, జర్నలిస్టు సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ కుకుడపు మత్యాలుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పిఎస్ రిలే నిరాహార దీక్షలు

మర్రిగూడ,13మార్చి,(ప్రభాతవార్త):



మర్రిగూడ మండలం ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మాదిగలకు 11శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఎస్సీలను ఏబిసిలుగా కాకుండా ఏబిసిడిలుగా 4 గ్రూపులుగా వర్గీకరించాలని ,అలాగే వర్గీకరణ చట్టం అయ్యేవరకు గ్రూప్ 1,2,3 ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో రిలే మంద కృష్ణ మాదిగ ఆదేశాలమేరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కల్పించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మర్రిగూడ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్‌మాదిగ, ఎమ్మార్పిఎస్ మాజీ మండల అధ్యక్షులు దామెర సత్తయ్య మాదిఆగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మైలారపు రాజు మాదిగ, యాచారం శివకుమార్ మాదిగ, కల కొండ నర్సింహమాదిగ, దాసరి ఇస్తారి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ వినయ్ అన్న ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**ములుగు, మార్చి 14, ప్రభాతవార్త :** ములుగు జిల్లా బారసోసియేషన్ అధ్యక్షులు మసరజని వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కోర్టులో పనిచేసే న్యాయ వాదులందరూ రంగులను ఒకరిపై ఒకరు చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మసరగాని వినయ్ కుమార్, బానోతు స్వామి దాసు తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 14

కులమతాలకు, వర్గాలకు అతీతంగా జరుపుకునే రంగుల పండుగ హోళీ అందరి జీవితాలలో సుఖశాంతులను తీసుకురావాలని అందరు ఆనందంగా జీవించాలని కోరుతూ మండల ప్రజలకు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య అన్నారు. శుక్రవారం హోళీ సందర్భంగా మండల ప్రజలతో రంగుల సంబరాలలో పాల్గొని శుభాకాంక్షలు



తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు హోళి పండుగ శుభాకాంక్షలు

అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని
హోళి రంగుల పండుగ ఇస్తుంది..
వేలాది ప్రజల మధ్యన్న అంబరమంటిన వేడుకలో పాల్గొన్న.,
నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 14** హోళి పండుగను పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ప్రజాప్రతినిదులు, నాయకులకు, అభిమానులకు, కార్యకర్తల నడుమ భారీ ర్యాలీతో బయలుదేరి ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియ జేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :రాజకీయలకు అతీతంగా వచ్చిన ప్రతి ఒక్కరికి హోళి శుభాకాంక్షలు..గడిచిన సంవత్సరాల్లో ప్రతి సారి హోళి పండగకు నాపై కేసు ఉండేది, నేడు వాటన్నిటిని చేదిస్తూ స్వేచ్ఛగాహోళి ఆడు కున్నాం.... ప్రజా పాలన వచ్చిన తర్వాత స్వేచ్ఛ వాయులో ప్రతీ పండగ జరుటుకున్నాం...సంప్రదాయహోళినికాపాడు కుందాం... తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటాకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం తో కక్ష సాధింపు చర్యలకు లేవురాజకీయ విమర్శలై తప్ప వ్యక్తిగత విమర్శలు ఉండదుగత పాలన లో ప్రభుత్వ కార్యాలయాలు ధ్వంసం చేశారుజిల్లాలోనే ఆదర్శంగా మున్సిపాలిటీగా నకిరేకల్ చిట్యాల ను తీర్చిదిద్దుతాంత్వరలో అయిటిపాముల లిఫ్ట్ పంపు హౌజ్ పనులను నిర్మాణం ప్రారంభిస్తాంబిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు ద్వసం చేశారుహైదరాబాద్ కేంద్రంగా 20 లక్షల కోట్ల ఆదాయం 100జ్బు నాయకుల చేతిలో ఉందిప్రతి హామి కూడ నేరవేరుస్తాం నకిరేకల్ నియోజకవర్గం ప్రజలందరికీ హోళి శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజర్ల శంభ య్య నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి నకిరేకల్ మండల అధ్యక్షులు ఏసు పాదం కేతిపల్లి మండల అధ్యక్షులు కంప సాటి శ్రీనివాస్ యాదవ్ నకిరేకల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరు నాయకులు పాల్గొన్నారు

## కనుల పండువగా శ్రీకృష్ణ కల్యాణం

*చిట్యాల రూరల్, మార్చ్ 14, ప్రభాతవార్త :*





చిట్యాల మండలం తాళ్ళవెల్లెంల గ్రామంలోని శ్రీకృష్ణ మందిరంలో శుక్రవారం పాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకుని సంపూర్ణ శ్రీకృష్ణ కల్యాణోత్సవం ను కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, విష్ణు సహస్ర నామ పారాయణంను జరిపించారు. అనంతరం శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణుడి కల్యాణోత్సవంను పూజారులు వేద మంత్రోర్చణల మధ్య వైభవంగా జరి పించారు. అదేవిధంగా శ్రీకృష్ణ హోమం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాముహిక శ్రీసత్య నారాయణ స్వామి వత్రాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం హోళీ వేడుకలను ఆనందోత్స హాలతో భక్తులు సందడి చేశారు.పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు నిర్వహకులు అన్న సంతార్పణ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపకుడు పామనగుళ్ళ వెంకటేశ్వర్లు, వెంకట్, హరి, రాజేంద్ర, అమర్, ప్రదీప్, సందీప్, రఘు, జలంధర్, శివస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి.ఎమ్మెల్సీ ఎంసి. కోటి రెడ్డి.

*నిడమనూర్ ప్రభాతవార్త మార్చ్ 14*



నిడమనూర్ మండలం ముప్పారం గ్రామం లో పురాత న 903ఏ ళ్ల చరిత్ర కలిగిన శ్రీ అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్య అతిథిగా శుక్రవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చరిత్రలో గల దేవాలయంలో స్వామివారిని దర్శించు కొని, పూజలు చేయడం చాలా సంతోషకరమని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ ఎడవల్లి విజయ్ కుమార్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రామేశ్వరీ మట్టారెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ కేశ బోయిన జానయ్య, గౌడ్, మాజీ ఎంపిటిసి భాస్కరి నాగేంద్ర నారాయణ, అల్లం పల్లి ప్రసాద్, కోట్ల సైదులు, గణపురం రాంబాబు, కే ఎస్ ఎన్ రాజు, గంగాధర్, కంచి శ్రీను, దారం యాదగిరి, సింగిరికొండ కిషన్, మేకల అనిల్, సురేష్ గౌడ్, చిలకల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 14*



నార్కట్‌పల్లి మండల ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ ఆరుణాచల క్షేత్రంలో గిరి పదక్షిణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు మండల నాయకులు.శుక్రవారం మాఘ పౌర్ణమి హోళి పండుగ సందర్భంగా అరుణాచల క్షేత్రంలో గిరి ప్రదక్షిణ చేసి రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి మంచి పాలన అందించేందుకు అవసరమైన శక్తి సామర్థ్యాలను ఇవ్వాలని, నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే సహకారంతో పాడిపంటలతో సుభిక్షంగ ఆఉండాలని కోరుకున్నారు.క్షేత్రదర్శనం వడ్డె భూపాల్ రెడ్డి, ఎల్లందుల లింగస్వామి, పల్లె నరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.




## నకిరేకల్ లో తన స్వగృహంలో హోలీ పండుగ వేడుకలు

ఘనంగా నిర్వహించి హోలీ సంబరాల్లో పాల్గొన్న దైద రవీందర్



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 14** శుక్రవారం రోజు రంగుల పండగ హోలీ సందర్భంగా దైద రవీందర్ తన స్వగృహంలో కాంగ్రెస్ కార్యకర్తలు , ప్రజలతో కలిసి సాంప్రదాయ రంగులతో హోలీ సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ హోలీ పండుగ వస్తుందంటే చాలు దేశమంతా పండుగే దీపావళి తర్వాత దేశములో అత్యంత వేడుకగా జరుపుకొనే పండుగలలో ఇది ఒకటని అన్నారు హిరణ్యకశిపుడి రాక్షస సోదరి హోళిక ప్రహ్లాదుడిని చంపడానికి అతనిని తీసుకొని మంటల్లో దుకగా విష్ణు మాయతో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయటపడగా రాక్షసి హోలీక మంటల్లో కాలిపోతుంది హోలిక దహణమైన రోజునే హోలీ అని పిలుస్తారన్నారు అందరూ సంప్రదాయ రంగులతో హోలీ జరుపుకోవాలని , ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

## ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

*చిట్యాల రూరల్, మార్చ్ 14, ప్రభాతవార్త :*

చిట్యాల మునుగోడు మార్గంలోని ప్యాసింజర్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం సమావేశాన్ని చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బత్తుల జనార్ధన్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా పామనగుళ్ళ బుచ్చిరాములు, కోశాధికారిగా దొడ్డి శ్యామ్, కార్యదర్శిగా బత్తుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా రెవిల్లి భగవంతు, ప్రచారకార్యదర్శిగా రామ్, కార్యవర్గ సభ్యులుగా చిత్రగాని నర్సింహ్మా, జోగు లింగస్వామి, బైరు భిక్షం, గంజి శేఖర్, జక్కల వెంకన్న లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 14*

మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో శ్రీ భూనీళా గోదా సమేత శ్రీ సాలగ్రామ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అధ్యయన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ నెల 19న ముగియనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు స్వామి వారి కళ్యాణోత్సవం, 18న చక్రతీర్థం,19న దోపోత్సవం కార్యక్రమాలను నిర్వహించనున్నారని ఆలయ అధికారులు తెలిపారు.కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.మండలంలో మరెక్కడా లేని విధంగా పాలరాతితో నిర్మితమైన సాలగ్రామ వెంకటేశ్వర స్వామి దేవాలయం మహిమాన్విత మైనదని, ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక క్షేత్రంగా కూడా విలసిల్లుతున్న క్షేత్రంలో ఉత్సవాలకు మండలం నలుమూలలనుండే కాకుండా ఇతర జిల్లాలనుండి కూడా భక్తులు తరలివస్తున్నారు.

# వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

...పది పరీక్షలకు సన్నద్ధం

...ప్రణాళికతో ఉపాధ్యాయులు ముందుకు

...విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

...వెనుకబడినవారిపై దృష్టి



*కొండమల్లేపల్లి,14వ మార్చి,ప్రభాతవార్త:*
ప్రభుత్వ పాఠశాలల్లో పదిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. అర్థమయ్యేలా పాఠాలను బోధించడమేకాకుండా విద్యార్థుల్లో మనోబలాన్ని నింపుతున్నారు. మండల కేంద్రం లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నవంబర్ నుంచే విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఇప్పటికే విద్యార్థులకు అభ్యాస దీపిక పుస్తకాలను అందజేశారు. ఇప్పటికే దాదాపు 80శాతం సిలబస్ పూర్తికాగా, ఈ నెలాఖరు వరకు వందశాతం సిలబస్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి:**
మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం 212 మంది పదవ తరగతి విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో బాలురు 132, బాలికలు 80 మంది విద్యార్థులు ఉన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో నవంబర్ నుంచి ప్రత్యేక తరగతులు ప్రారంభ మయ్యాయి. పదవతరగతి విద్యార్థులకు ఉదయం ,సాయంత్రం ఒక గంటపాటు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. రోజుకు ఒక సెక్షన్‌కు ఒక సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం మెరుగైన ఫలితాలను సాధించాలనే లక్ష్యంతో విద్యార్థులకు రోజువారి టెస్టులను నిర్వహిస్తున్నారు. వెనుకబడిన విద్యారు ్థలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సిలబస్‌ను సాధ్య మైనంత వరకు పూర్తి చేసేందుకు ప్రయత్ని స్తున్నారు. నెల వరకు ఈ ప్రత్యేక తరగతులు నిర్వహించి, మార్చిలో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. మండలంలో రెండు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఎస్సీ గురుకుల పాఠశాల, జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, కేజీబీవి, 5ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. మండలంలో మొత్తం దాదాపు 900 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు.

**వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం: నాగేశ్వర్‌రావు ప్రధానోపాధ్యాయుడు, జెడ్పీహెచ్ఎస్, కొండ మల్లేపల్లి:**



ప్రత్యేక తరగతులు ఫిబ్రవరి ,మార్చి మొదటి వారం వరకు కొన సాగుతాయి. సబ్జెక్టుల వారిగా పాఠాలు బోధిస్తూ విద్యార్థులను ముందుకు తీసు కెళుతున్నాం. సిలబస్ ప్రకారం బోధన చేపట్టి ఫలితాలు సాధించ డానికి పకడ్బంధీగా చర్యలు తీసుకుంటున్నాం. వందశాతం ఫలితాలు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉన్నత జిపిఏ సాధించేలా కృషి చేస్తున్నాం. 10 జిపిఏ సాధించాలనే లక్ష్యంతో పకడ్బంధీగా ప్రణాళికతో ముందు కెళుతున్నాం. పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే విదంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. పది విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి.

**బొడ్డుపల్లి స్పందన ( 10వ తరగతి విద్యార్థిని):**



పాఠశాలలో ఉపాధ్యా యులు ప్రణాళిక ప్రకారం చదివిస్తున్నారు. సబ్జెక్టు లలో వస్తున్న సందేహా లను ఎప్పటి కప్పుడు ప్రత్యేక తరగతుల్లో ఉపాధ్యా యులను అడిగి తెలుసు కుంటున్నాం. పాఠశాల విద్యార్థు లందరు మంచి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రోత్స హిస్తున్నారు.

# ఘనంగా హోలీ పర్వదిన వేడుకలు

*కట్టంగూర్,మార్చి 14, ప్రభాతవార్త*
కట్టంగూరు మండల వ్యాప్తంగా శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగులలో మునిగి తేలారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని కాలనీలలో యువత తెల్లవారుజాము నుండే హోలీ వేడుకలలో మునిగిపోయారు. ఒకరిపై మరొకరు రంగులు జల్లుకుంటూ బ్యాండ్ మేళాలలో నృత్యాలు చేయడంతో పాటు.. ఎదురుపడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ఇంటి వద్ద నిర్వహించిన వేడుకలకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, యువతీ, యువకులు హాజరయ్యారు. అనంతరం నకరికల్లు శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించే హోలీ వేడుకలకు భారీ ర్యాలీగా వెళ్లి హాజరయ్యారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్న వారితో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. వారి ఉత్సాహానికి సంగీతం ఇంకాస్త జోష్ పెంచింది. హుషారెత్తించే డీజే సాంగ్స్ స్టెప్పులతో హోరెత్తించారు. ఆయా కార్యక్రమాల్లో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసిలు సుంకరబోయన నరసింహ, తరాల బలరామ్, మాజీ ఎంపీపీలు రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కొండ లింగస్వామి గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, పోగుల నరసింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్, మిట్టపల్లి శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు పరమేష్ గౌడ్, గట్టి గొర్ల సత్తయ్య, ముక్కామల శేఖర్, ఐతగోని సైదులు గౌడ్, గోషిక అం జన్ కుమార్, కొంపెల్లి సైదులు, బుచ్చాల వెంకన్న గౌడ్, ఎ,రుకల మల్లేష్ గౌడ్, అంతటి శ్రీను, గుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎంపీటీసీ మాద పద్మ యాదగిరి ఆధ్వర్యంలో మహిళలు హోలీ వేడుకలు నిర్వహించారు.

**రాకింగ్ యూత్, జై గణేష్ మహిళాల ఆధ్వర్యంలో....**
మండల కేంద్రమైన కట్టంగూర్ లోని కల్మేర రోడ్డులో రాకింగ్ యూత్ మహిళలు, జై గణేష్ కమిటీ సభ్యులు హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోగుల పద్మ, పెద్ది అలివేలు, ఐతగోని వెంకటేశ్వరి, రాచకొండ నాగమ్మ, మద్దెల కవిత, అంతటి జ్యోతి, అంతటి హేమలత, ఇట్టెమల్ల రేణుక, ఆల్దాసు నిర్మల, అంతటి నాగమణి, అబ్బగోని సంతోష తదితరులు పాల్గొని ఒకరిపై ఒకరు సంతోషంగా రంగులు పులుముకున్నారు.





## నల్లగొండ వార్త

### హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

తెలియజేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 14**శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ,ఆరోగ్యంగా ఉండాలని అన్నారు .సంవత్సరానికి ఒకసారి వచ్చే హోలీ ,దీపావళి లాంటి అన్ని పండగలను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిపి నిర్వహించుకోవడంలో ఆనందం ఉంటుందని అన్నారు. ఈ హోలీ పండుగ జిల్లా ప్రజలకు సుఖ సంతోషాలను కలిగించాలని, అలాగే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షి ంచారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో పాటు , జిల్లా కలెక్టర్ భర్త ఐఏఎస్ అధికారి భవేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు, ఎస్పీ కుటుంబ సభ్యులు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### యాపిల్ సాగుపై అవగాహన పెంచుకోవాలి: హాలియా మార్కెట్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 14:*



యాపిల్ సాగుపై అవగాహన పెంచుకోవాలని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో యాపిల్ సాగును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవ సాయాన్ని నమ్ముకున్న రైతులు కొత్తగా ఆలోచించాలని, ప్రత్యామ్నాయ పంటలు, ఆదాయం చేకూర్చే పంటల సాగుపై అన్నదాతలు దృష్టి సారించాలన్నారు. వరి, మొక్కజొన్న, పత్తిపంటలతో శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువ వస్తుండడంతో లాభాలు పొందే ఇతర పంటల వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. సాగు చేస్తున్న కశ్మీర్ యాపిల్ బేర్ సాగు రైతులు ఆకర్షించాలని, సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తూ లాభాలను ఆర్జించాలన్నారు. కొత్తగా సాగు చేసే పంటలను అధికారులు, ఇతర జిల్లాలకు చెందిన రైతులతో కలిసి సాగు వివరాలు తెలుసుకోవాలన్నారు. మొదట్లో కాస్త ఇబ్బంది ఎదురైనా ప్రస్తుతం లాభాలు రావడంతో సంతృప్తిగా ఉంటుందన్నారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైకాని లక్ష్మయ్య యాదవ్, కోట నాగిరెడ్డి, నాగరాజు, హనుమంత్ రెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

# కాదేదీ కబ్జాకు అనర్హం.....డ్రైనేజీ పై స్లాబ్

## ఆపైన షెడ్ ఏర్పాటు... రోడ్డుకు గేటు ఏర్పాటు వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న వైనం. మున్సిపాలిటీలో కబ్జాదారుల పర్వం. ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని అధికారులు





.కోదాడ , మార్చి 14, ప్రభాతవార్త

:ప్రభుత్వ స్థలము పారే కాలువ డ్రైనేజీ కాలువ ఏదైనా సరే కబ్జా చేయడానికి అనర్హత కాదని కోదాడ పట్టణంలో కొద్దిమంది ఆక్రమణదారులు నిరూపిస్తున్నారు. తమ ఇళ్ల నిర్మాణానికి కలిసే విధంగా ఉన్న, తమ వ్యాపారాలకు అనుకూలంగా ఉంటుందనుకున్నా సదరు స్థలాన్ని , డ్రైనేజీలను కబ్జా చేసి ఆక్రమించుకోవడం



పట్టణంలో పరిపాటిగా మారింది. అధికారుల నిరక్ష ్యమ్లా లేదా ఒత్తిళ్లకు లొంగడమా అనేది పట్టణంలో చర్చ జరుగుతున్న పరిస్థితి.ప్రభుత్వ భూమి, మురుగుపారే కాలువలు, ఎన్ఎస్పి కాలువలు చెరువు శిఖం కనిపిస్తే చాలు గద్దల్లా వాలిపోతున్నారు అక్రమార్కులు. పట్టణంలో రోజురోజుకు భూమి విలువ పెరిగి ప్లాట్ల విలువ కోట్లల్లోకి మారిపోవడంతో అక్రమార్కులు కోట్లాది రూపాయలు విలువ చేసే భూమిని, మున్సిపల్ రోడ్లను, డ్రైనేజీ కాల్వలను ప్లాట్లుగా మార్చి కబ్జా చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. మున్సిపల్ ఆస్తులను పూర్తిస్థాయిలో కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు చెబుతున్నప్పటికీ , అమలు చేయడంలో విఫలమవుతున్నారు. పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలకు మురుగు కాలువల్లో వర్షపు నీరు ఎక్కువ కావడంతో డ్రైనేజీలు ఆక్రమణలకు గురి కావడంతో రహదారుల మీదకు చేరి పట్టణంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా కోదాడ మున్సిపల్ పరిధిలోని లాల్ బంగ్లా సమీపంలో ఏకంగా చెరువులోకి వెళ్లే 10 అడుగుల మేర ఉండాల్సిన పంట కాలువ, డ్రైనేజీ పై స్లాబ్ వేసి , డ్రైనేజీ తో పాటు రోడ్డును సైతం కబ్జా చేశారు. అంతటితో ఆగకుండా ఆ రోడ్డుపై షెడ్డు నిర్మించి రాకపోకలు జరగకుండా గేటును ఏర్పాటు చేసి వ్యాపార అవసరాల కోసం వినియోగిస్తున్నారు. మున్సిపల్ అధికారుల అలసత్వమో, మామూళ్ల ప్రమేయమో, రాజకీయ ఒత్తిళ్ల కారణమో కానీ, ఇంత జరుగుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై మున్సిపల్ అధికారుల వ్యవహార శైలిపై పట్టణంలో చర్చ జరుగుతోంది.ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్.........పెద్ద చెరువు వద్ద ఈ మురుగు కాలువ ను బ్లాక్ చేయడం వల్ల ( ఆక్రమించి కాలువపై స్లాబ్ వేయడం వలన) గత సెప్టెంబర్ లో వచ్చిన వర్షాలకు వరద నీరు సక్రమంగా వెళ్లడానికి వీలు లేక మెయిన్ రోడ్డు వద్ద కల్వర్ట్ వరకు వరద నీటి వృద్ధితి పెరిగి సూర్యాపేట రోడ్డులో రంగా దియేటర్ చౌరస్తా నుండి శ్రీనివాస థియేటర్ వరకు రోడ్డుకు ఎడమవైపు ఉన్న అన్ని దుకాణాల సముదాయాలు, అండర్ గ్రౌండ్లలో పూర్తిగా వరద నీటితో నిండి కోట్లాది రూపాయల నష్టం జరిగింది. పైనుంచి వచ్చిన వరద నీరు పెద్ద చెరువులోకి వెళ్లడానికి ఉన్న ఏకైక మార్గం ఈ కాలువ, డ్రైనేజీ. అది కూడా పూర్తిగా ఆక్రమణలకు గురి కావడంతో గతంలో వచ్చిన వరద బీభత్సాన్ని సృష్టించింది. వరద బీభత్సం తర్వాత ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూర్యాపేట రోడ్డు లోని డ్రైనేజీని, వరద నీటిలో మునిగిపోయిన దుకాణాల సముదాయాలను పరిశీలించి, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా డ్రైనేజీ పై శాశ్వత కాంక్రీట్ స్లాబ్ లను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినప్పటికీ, మున్సిపల్ అధికారులు అమలు చేయకపోవడం గమనార్హం.ఇలాంటి కబ్జాలపై స్థానికులు మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసినా క్షేత్రస్థాయిలో అధికారులు స్పందించడం

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఎం పోరు యాత్ర

గరిడేపల్లి మార్చి 14 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా సిపిఎం ఆధ్వర్యంలో పోరు యాత్ర నిర్వహిస్తున్నట్లు మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ తెలిపారు. మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో జుట్టుకొండ కళమ్మ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి సిపిఎం పోరుయాత్ర పేరుతో



పోరాటం చేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి ్మ తో పాటు తులం బంగారం ఇస్తామని ప్రతి పేదవాడికి ఆత్మ భరోసా పేరుతో ఏడాదికి 12,000 అందిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. వీటితోపాటు కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాల సమస్యలను తెలుసుకుని వాటిని సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో అందిస్తామని అనంతరం మండల స్థాయి అధికారులకు వినతి పత్రాలు అందించి పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల సైదయ్య, దోసపాటి భిక్షం, శ్రీనివాస్, సోమయ్య, అంబటి బిక్షం, మాజీ సర్పంచ్ యామ గాని వెంకటేశ్వర్లు, బోయిళ్ళ అర్జున్, రాయిరాల శ్రీనివాస్, మండవ నారాయణ, అంబటి బిక్షం, పఠాన్ మై బెల్లి, జుట్టు కొండ కలమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కనకదుర్గ అమ్మవారి కళ్యాణం

మునగాల మార్చి 14 ప్రభాతవార్త

మునగాలో కనకదుర్గ అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. 13వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేపట్టారు. మల్లికార్జున స్వామి, కనకదుర్గమ్మ వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు వేదమంత్ర పండితోత్సవ మధ్య వైభవ పేతంగాఆలయ ప్రధానఅర్చకులుకందాల. ప్రశాంత చార్యులు ఆధ్వ ర్యంలో అమ్మవారి కళ్యాణం కన్నుల పం డుగ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో



ఆలయ కమిటీ అధ్యక్షుడు దేవరం. వెంకటరెడ్డి ఎలక నాగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎలుక ప్రతాపరెడ్డి రవీందర్ రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకాలు

రాజపేట, మార్చి 14 ప్రభాతవార్త

రాజాపేట మండలం రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక హారతి పూజా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరగగా ఆలయ అర్చక స్వాములు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

# ఘనంగా హోలీ వేడుకలు

మునగాల మార్చి 14 ప్రభాతవార్త

హోలీ వేడుకలను పురస్కరించుకొని మునగాల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద తారతమ్య భేదం లేకుండా హోలీ పండుగ వేడుకలు నిర్వహించుకునేందుకు ముందుకు వచ్చారు. ఒకరికొకరు రంగులను గుప్పుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పలు వీధుల గుండా తిరుగుతూ స్నేహితుల వద్దకు వెళ్లి రంగులు చల్లుకుంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపి ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం అనైతికం



హుజూర్ నగర్ టౌన్, మార్చి 14, ప్రభాతవార్త :

మాజీ మంత్రి తెలంగాణ పోరాటయోధుడు సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం అనైతికమైన చర్య అని తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణం లో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు, పలు వు రు బిఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా మలిదశ తెలంగాణ ఉద్యమ కారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లను అమలు చేయడంలో విఫల మై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల ను అణచివేసే ధోరణి సరైనది కాదన్నారు.అదేవిధంగా శాసనస భాపతి హక్కుల గురించి ప్రశ్నించినందుకు సస్పెండ్ చేస్తా రా అని ఈ సందర్భంగా ప్రశ్నిం చారు. అమలు కానీ హామీ లను ఇచ్చి చతికిల పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జగదీశ్ రెడ్డి మీద విధించినటువంటి సస్పెండ్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ కెవి నియోజకవర్గ అధ్యక్షు డు పచ్చిపాల ఉపేందర్, ఉద్యమ నాయకులు చిలకరాజు అజయ కుమార్, దొడ్డ నరసింహా రావు, న్యాయ వాది నగేష్ రాథో డ్, కొనగంటి సత్యనారాయణ రెడ్డి, కోలా శ్రీని వాస్ గౌడ్, ముల్కల పల్లి రాంబాబు, గొబ్బి రాము, మహేష్, కొర్ర వీర య్య, సైదులు ఎర్రయ్య, శ్రీను, నాగరాజు, రాము బ్రహ్మం, ములకల పల్లి శీను, జోగు వెంకన్న, కటారి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# గరిడేపల్లి లో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



గరిడేపల్లి, మార్చి 14, ప్రభాతవార్త :

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ని అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయటాన్ని వ్యతిరేకిస్తూ మండల కేంద్రమైన గరిడేపల్లి లో శుక్రవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బి ఆర్ ఎస్ మండలం పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్ మాట్లాడుతూ స్పష్టమైన కారణం లేకుండా జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ చేయటం ఏమైనా చర్యని అన్నారు ప్రజా పాలన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక పనులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వృద్ధుల పక్షాన నిలదీసిన నేతపై కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన కుటిల చర్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీష్ రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తాం అనుకుంటే అది పొరపాటు అవుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న తీరు తెలంగాణ సమాజమంతా చూస్తుందని ప్రజాక్షేత్రంలో ప్రతిదానికి ప్రభుత్వానికి సమాధానం ప్రజలే చెప్తారని అన్నారు. కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, నాయకులు వీరం రెడ్డి శంబిరెడ్డి, కీత రామారావు, రామ్ సైదులు, షేక్ అబ్దుల్ నబీ, కడియం వెంకట్ రెడ్డి, గాలి రామకృష్ణ, పేరబోయిన వెంకన్న, నకిరేకంటి ప్రసాద్, భాస్కర్, సైదిరెడ్డి, రాజమోళి, ప్రధాని సైదులు, హేమ్లా నాయక్, వెంకటేశ్వ ర్లు, అంజి, నగేష్, అజ్గర్, నరేందర్, కృష్ణ, సైదయ్యా, కృష్ణారెడ్డి, నాగ శేఖర్, బిక్షం, సుందరయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## అనందోత్సవాల నడుమ హోలీ సంబురాలు

.మాడుగులపల్లి, మార్చి 14(ప్రభాత వార్త



వసంత మాసంలో, వచ్చే హోలీ పండుగను, పురణాల ప్రకారం హిరణ్య కష్యపుణి చెల్లి హోలీకా అనే రాక్షసి మంటల్లో కాలి చనిపోయిన సందర్భంగా, రాక్షసి పీడ విరగడ అయ్యిందని అందుకు సూచకంగా,అధిక సంఖ్యలో ప్రజలు, హిందువులు సంప్రదాయ బద్దంగా, వివిధ రంగులు చల్లుకుని హోలీ సంబురాలు జరుపుకోవడం జరుగుతుందని , భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి తెలిపారు.ఈ హోలీ పండుగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా మండల కేంద్రం లో అనందోత్సవాల నడుమ రంగులు చల్లు కొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఈనెల 15 నుండి ఒక పూట బడులు

వేములపల్లి,మార్చ్ 14(ప్రభాత వార్త:



పాఠశాల విద్యా కమిషనర్!! డైరెక్టర్ ఆఫ్ పాఠశాల విద్య ఆదేశాల మేరకు ఈనెల 15 నుండి అన్ని య జామాన్యాల పరిధిలో పనిచేస్తున్న ఒక్క ప్రూట బడులు ని ర్వ హి విద ్యా ధికారి ల క్ష ్మణ్ నాయక్ . గురువారం ్ స్థానికంగా మాట్లాడుతూ వ , జి ల్లా పరిషత్ పరిధిలో ఎ ినిపోసే ఎా లో ఉదయం8 గంట ల న ుండి వ ధ్యాహ్నం 12:30 వరకు పా ఠశా లలు ప ని చేయను న్నట్లు తెలిపారు. ప దవ తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 1:00 నుండి 5 గంటల వరకు పాఠశాలలు పనిచేస్తాయని, ఏప్రిల్ 23 విద్యా సంవత్సరం ముగింపు రోజ న్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట



)తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో హోలీ పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉద్యోగులందరూ రంగులను ఒకరికొకరు ఆత్మీయంగా పూసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ యూనియన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక హోలీ అని రంగుల కలయికతో కుల మతాల కతీతంగా అందరూ కలిసి సంతోషంగా జరుపుకునే పండుగనే హోలీ అని, రంగుల లాగానే మన జీవితాలు కూడా ఆనందంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు మడి పడక సైదులు, బచ్చలకూరి శ్రీనాథ్, టీజీవో నాయకులు డాక్టర్ బట్టు గోపి, అంబేద్కర్, దర్శనం మల్లేశం చిన్న శ్రీరాములు షేక్ హుస్సేన్ వల్దాసు నాగేందర్, సజ్జన్ కుమార్, సైమన్, రామ్మూర్తి యాదగిరి నాగార్జున నకరికంటి రాములు వెంకట్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడవల్లి గ్రామ కమిటీ చెల్లదు

.నూతనకల్.. మార్చి 14 (ప్రభాత వార్త



ఎడవల్లి గ్రామంలో నూతనంగా వేసిన కమిటీ చెల్లదని పాత కమిటీ ని కొనసాగించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లా మండల స్థాయి నాయకుల ప్రమేయం లేకుండా ఏ కమిటీలు వేసిన అవి చెల్లవని ఎడవల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా భయ్యా గంగయ్య యాదవే కొనసాగుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రంగుల పండుగ హోలీ వేడుకలు

త్రిపురారం. ప్రభాతవార్త:



రంగుల పండుగ హోలీ వేడుకలను శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల,మత, లింగ, వ యోభే దం తేడా లేకుండా అందరూ పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ రంగులు పూసుకున్నారు. రసాయనిక పదార్థాలతో తయారైన రంగుల వినియోగాన్ని నిలువరించాలన్న పర్యావరణ ప్రేమికుల మాటలను ఖాతరు చేయకుండా విరివిగా అవే రంగులను వినియోగించారు. మండల కేంద్రంలోని ప్రధాన కేంద్రంతోపాటు, రామాలయం వీధి, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాలలో రాజకీయ వివిధ పార్టీలకు చెందిన వారు ఈ హోలీ వేడుకల్లో పాల్గొని పరస్పరం రంగులు చల్లుకున్నారు. మాటూరు గ్రామంలో కామ దహనం అనంతరం హోలీ వేడుకలను జరుపుకున్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు అభినందనలు

త్రిపురారం. ప్రభాతవార్త:



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ ను శుక్రవారం(త్రిపురారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానావత్ భాస్కర్ నాయక్ కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ కార్యకర్తలను ఆదరించి, అభిమానించి, అవకాశాలు కల్పించడంలో భాగంగానే సీనియర్ నాయకులు కేతావత్ శంకర్ నాయక్ కు ఎమ్మెల్సీ పదవి రావడం అభినందనీయమన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు

మిర్యాలగూడ మార్చి 14 (ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును సబ్ రిజిస్ట్రర్ కార్యాలయ అధికారి ఎండి షఫీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం తన నివాసం వద్ద ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ అనంతరం ముస్లిం సోదరులకు విందును ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ముస్లిం మత పెద్దలు, వివిధ మసీద్ కమిటీల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ రియాజ్, మోలానా వలివుల్లా, ముఫ్తి జావీద్, అతికుర్రహ్మాన్, మహమ్మద్ అలీ, మహమ్మద్ ఫజల్, మహమ్మద్ ఫరూక్, షేక్ జావిద్, షేక్ ఇస్మాయిల్, షేక్ ఎజాస్, మహమ్మద్ ఫిరోజ్ మహమ్మద్ అర్షద్, అమీర్, ఖాజా, ఖలీద్, తోపాటు సమీ ఖాద్రి, మాజీ కౌన్సిలర్ సలీం, మొయిజ్, గయాస్, యూనస్, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## ప్రజా కోర్టులో కాంగ్రెస్‌కు శిక్ష తప్పదు

### - పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త





ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక పాలనపై నిలదీసిన ప్రధాన ప్రతిపక్షంబారాసను సస్పెన్షన్లతో నిలువరించడం దుశ్చర్య అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. స్పీకర్‌పైవ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేశారనే అ కారణంతో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్‌రెడ్డిని శాసనసభ నుండిబహిష్కరించడంపై పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాల మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సూచనలతోశుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీతో బారాస శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగారైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ అసెంబ్లీలో బారాస సభ్యుల గొంతునొక్కి తామేదోసాధించినట్లు కాంగ్రెస్ భ్రమలో ఉందని 420 హామీలపై నిలదీస్తుంటే ప్రభుత్వం తట్టుకోలేకనే ఇలా చర్యలకు పాల్పడుతుందని, అయినా ప్రజల కోసం ప్రజాపక్షాన మా పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి మోసిన్‌అలీ, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిబాబునాయక్,నాగార్జునాచారి, మగ్దూంపాషా, ఎండి షోయబ్, శ్రీనివాస్‌రావు, వజ్రం, మాజీద్, బాబయ్య, బాలాజీనాయక్, చిర్ర మల్లయ్యయాదవ్, చౌగాని బిక్షంగౌడ్,పిసికె ప్రసాద్, దర్గాప్రసాద్, బొడ్డు నందకిశోర్‌యాదవ్, రాములుగౌడ్, యర్రమళ్ల దినేష్,మన్నెం శ్రీనివాస్‌రెడ్డి,జలికంటి యాదగిరి,జక్కా ్ రాజుయాదవ్, పెరుమాళ్ల దనమ్మ, దొండ రామరాజు, సాధినేని శ్రీనివాస్‌రావు, చిర్ర మల్లేష్‌యాదవ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఘనంగా హోళీ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 14 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన శుక్రవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి కామ దాహనం చేసిన గురువారం రోజు ఉదయం హోళీ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో చిన్నా, పెద్దా, తేడా లేకుండా సంబూరాల్లో మునిగిపోయారు. యువత రంగులు చేతపట్టుకుని వీధుల్లో తిరుగుతూ హోళీవేడుకలను నిర్వహించుకున్నారు. హోళీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.

# జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ కు నిరసనగా దిష్టిబొమ్మ దహనం



**నేరేడుచర్ల మార్చి 14 ప్రభాతవార్త**

మాజీ మంత్రి శాసనసభ్యుడు గుంతకంట్ల జగదీశ్వర్ రెడ్డిని శాసనసభలోబడ్జెట్ సమావేశాలకు హాజరు కాకుండా సస్పెండ్ చేసినందుకు నిరసనగా శుక్రవారం నేరడుచర్లలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు, ఈ సందర్భంగా మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏకపక్షంగా జగదీశ్వర్ రెడ్డిని బడ్జెట్ సమావేశాల నుండి సస్పెండ్ చేయడం అమానుషమని వెంటనే సస్పెండ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జెడ్ పి టి సి సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల జయ బాబు, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ సింగిల్ విండో చైర్మన్ అనంత శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, మండల బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కొణతం లచ్చిరెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి,మర్రుశ్రీనివాసరావు, బొడ్డుపల్లి సుందరయ్య, కొణతం చిన్న లచ్చిరెడ్డి ఇంజమూరి రాములు, శీను నాయక్ ,పొక బత్తిన రాజేష్, వినాయకరావు, సుదర్శన్, లకుముల రవీందర్, పోరెడ్డి సోమిరెడ్డి, రాజేష్ తాళ్లూరి సాయి, సుదర్శన్, భరత్, ఉమ్మడి సైదిరెడ్డి, హరి నాగార్జున సత్యనారాయణ రెడ్డి బిక్షమారెడ్డి గురువయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుంది



**హుజూర్ నగర్ టౌన్, , ప్రభాత వార్త :**

అసెంబ్లీ లో బడ్జెట్ సమావేశాల నుంచి మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ ని ఎత్తివేయాలని హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. అసెంబ్లీ నుంచి మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ లో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అసత్యాలు అర్ధసత్యాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల వైఫల్యాలను ఎత్తి చూపుతున్న జగదీశ్ రెడ్డి ని కుట్రపూరితంగానే రేవంత్ సర్కార్ డైవర్షన్ డ్రామాతో సస్పెండ్ చేయించిందని ధ్వజమెత్తారు. బి ఆర్ఎస్ పార్టీ కనీసం అసెంబ్లీ రికార్డులు పరిశీలిద్దాం అని కోరిన స్పీకర్ పట్టించుకోకుండా అప్రజా స్వామికంగా సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించడమే అన్నారు ఎమ్మెల్యే పై విధించిన సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు మాట్లాడుతూ సభలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల గొంతు నొక్కి వేయడానికి అనని మాటలు అన్నట్టుగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. సభలో ప్రజా సమస్య లు చర్చకు రాకుండా అడ్డుకునే ప్రయత్నంలో భాగంగానే జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ కుట్రకు తెర లేపారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు శిక్ష తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు డాక్టర్ కె.ఎల్.ఎన్.రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ మాజీ సర్పంచులు పల్లె నాగిరెడ్డి గల్లా సైదులు, గుజ్జుల సుజాత అంజిరెడ్డి, షేక్ అలీ, కీత జయమ్మ ధనమూర్తి,పత్తిపాటి రమ్య నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీలు మల్లెపల్లి వీరబాబు రెక్కల శాంబిరెడ్డి, ములకలపల్లి రాంబాబు, గువ్వల వీరన్న నందిరెడ్డి సైదిరెడ్డి వీరమల్ల సుందరయ్య, తోట బిక్షం కృష్ణమోహన్, హుస్సేన్ మియా అశోక్, మట్టయ్య రవీందర్ అంజి, శిగం సత్యనారాయణ కట్టా సతీష్, నరసింహారావు నాగరాజు, శ్రీను రాము రాజశే ఖర్ రెడ్డి, సుందర్, దావీదు వీరబాబు, మహమ్మద్, శంబ య్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వాసవి క్లబ్ గవర్నర్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలు



**నేరేడుచర్ల మార్చి 14 ప్రభాతవార్త**

వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి మ్మ జన్మదిన వేడుకలను శుక్రవారం నేరడుచర్లలో అత్యంత ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, అమ్మకు గౌరవం జిల్లా ఇన్ చార్జి కందిబండ శ్రీనివాసరావు, డిస్టిక్ పి ఆర్ ఓ గారిణె అరుణకుమారి, సాంప్రదాయాల జిల్లా ఇంచార్జ్ వీరవల్లి శ్రీలత, వాసవి మాత పారాయణం జిల్లా ఇన్ చార్జి కందిబండ వాసంతి, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, జోన్ చైర్మన్లు గెల్లి లక్ష్మీ మ్మనరసింహారావు, ఢిల్లీ లక్ష్మీ మ్మప్రసన్న, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనురిసత్యనారాయణవాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఐతా సుమంత్, కోశాధికారి నకిరేకంటి వంశీ, వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శి గరిణెజ్యోతి, కోశాధికారి చెరుకు కవిత, మాజీ అధ్యక్షులు పాల్వాయి కృష్ణమూర్తి, గోళ్ళ సుధాకర్, ఊటుకూరి నటరాజ్, మురారి శెట్టి రమేష్, భువనగిరి అంజయ్య, జూలూరు అశోక్, తాళ్లూరి శ్రీనివాస్, నీల రామ్మూర్తి, పాల్వాయి గోపాలకృష్ణ, మా శెట్టి సైదయ్య, రాచకొండ రవి, చందా కిషన్, గుంటూరు మధు, మా శట్టిమోహన్, కురువెల్ల సత్యం, జయిని శ్రీను, వంకాయలశ్రీనివాసరావు, గెల్లి రాంప్రసాద్, చెరుకు రాము, ఈగ భాగ్యలక్ష్మి మ్మ, భువనగిరికళావతి, నరస కుమారి, వంకాయల విజయ, కొత్త పద్మ, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

## సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, , ప్రభాతవార్త**

:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకమందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా 14 వ వార్డులో శుక్రవారం సర్వే నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టణంలో అనేకమంది పేద బడుగు బలహీన వర్గాలకు సొంత జాగా కొంత ఉన్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కునేందుకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నార న్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల హామీలో పేదలకు పింఛన్లు పెంచుతామని, మహిళలకు 2500 ఇస్తామని, చెప్పినా నేటికీ అమలు నోచుకోలేదన్నారు. ఇంకా ఎంతోమందికి 500 రూపాయల గ్యాస్ రాయితీ సైతం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల అన్ని రకా ల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తుమ్మకొమ్మ యోన, చిన్నం వీరమల్లు, పాశం వెంకట నారా యణ, రేపాకుల వీరస్వామి ఇంది రాల త్రివేణి, ఇందిరాల లక్ష్మి మ్మ, ఇందిరాల నరసయ్య పాశం వీరబాబు, శీలం వెంకన్న, రేపాకుల వెంకన్న తదితరులు ఉన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## వైభవంగా తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

**నేరేడుచర్ల మార్చి 14 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో శుక్రవారం శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్స వాన్ని అత్యంత వైభవంగా , వేదమంత్రాలతో, మేళతాళాలతో నిర్వహించారు, వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, హరి సురేష్ కుమార్ శర్మ ల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్స వం సందర్భంగా మంగళ వాయిద్యములు , సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ , పుణ్యాహవాచనము, రక్షాబంధనము, దేవత కలశ ఆ వాహనముల విరాట్ల పంచామృత అభిషేకములునూతన వస్త్రాలంకరణ , పుష్పాలంకరణ, పుణ్యాహతి,శాంతి కళ్యాణం నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సాయంత్రం గ్రామంలో వీధి వీధిన అమ్మవారి ఊరేగింపు చేశారు, ఎస్ ఐ రవీందర్ ను కళ్యాణ మహోత్స వం సందర్భంగా సన్మానించారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహోత్స వాన్ని తిలకించారు,ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, కొండేటి వెంకటరెడ్డి, కళింగ రెడ్డి, పాపయ్య, కె రంగారెడ్డి, ఎస్ నాగయ్య, సిరికొండ వెంకట్ రావణ్ పాల్గొన్నారు,

## ఆనందోత్సాహాలతో రంగుల పండుగ



**నేరేడుచర్ల మార్చి14 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణము మండలంలో హోలీ పండుగను అన్ని వర్గాల వారు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు, వయసుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద యువతీ యువకులు విద్యార్థిని విద్యార్థులు కుల మత బేధంలేకుండా సమీపంలోని స్నేహితులపై వీధుల్లో తిరుగుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోలీ వేడుకలను . చిన్న. పెద్ద వయస్సు తారతమ్యం లేకుండా, కులమాతలకు అతీతంగా ఒకరి నొకరు రంగులు పూసుకొని హోలీ సంబరాలను జరుపుకున్నారు, యువకులు మోటారు సైకిళ్ళపై తిరుగుతూ స్నేహితుల ఇండ్లకు వెళ్ళి ఉత్స హాంగా రంగులు జల్లి హోలీ శుభాకంక్షలు తెలుపుకొన్నారు. మహిళలు పరిసర ప్రాంత గృహస్థులకు రంగులు చల్లి ఆనంధంగా సంప్రదాయ సిద్ధంగా రంగులు చల్లి ఆనందంగా హోలీ పండుగను జరుపుకొన్నారు. హోలీ పండగ సందర్భంగా విద్యార్థులతో, యువతీ యువకులతో వీధులన్ని కోలాహలంగా కనిపించాయి. వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ఎస్, బిజెపి తదితర రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు వేరువేరుగా హోలీ వేడుకలను జరుపుకున్నారు

## నేరేడుచర్లలో పెరుగన్నం పంపిణీ

**నేరేడుచర్ల, మార్చి 14 ప్రభాతవార్త**



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్స సంబరాలను శుక్రవారం నేరేడుచర్లలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరికొప్పుల నాగేశ్వరరావు ఆద్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు, పెరుగు అన్నం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొమరాజు శ్రీను, చిగుళ్ల సాయిచరణ్, పవన్ కళ్యాణ్, అంజి, రవి, వాసు, రాఖేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్

రాజపేట, మార్చి 14 (ప్రభాతవార్త)



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులు, అమలు కానీ హామీలపై అసెంబ్లీ సాక్షి గా ప్రజలకు తెలియజేస్తున్న మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి ని పథకం ప్రకారం సెషన్ మొత్తం సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని బీఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు నట్టు తిరుమలేశ అన్నారు. శుక్రవారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుందని, ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. ప్రశ్నించే గొంతును సస్పెండ్ చేయడం సమంజసం కాదని తిరుమలేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురై చనిపోయిన ఉపాధి కూలీ నర్సమ్మకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి..

. రాజపేట, మార్చి 14 (ప్రభాతవార్త)

రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయినందుకు ప్రభుత్వము వెంటనే 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కటికల రామచంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. రెక్కాడితే డొక్కనిండని అనేకమంది నిరుపేదలు ఎండనక, వాననక ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. కానీ పని ప్రదేశంలో కూలీలకు నిలువ నీడ లేక, సరైన మౌలిక వసతులు లేక అనేక ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చా. ప్రభుత్వము రోజు కూలి 300 రూపాయలు నిర్ణయించినప్పటికీ కొలతల కారణంగా కూలీలు ప్రస్తుత ఎండాకాలంలో ఎంత పని చేసిన 150 రూపాయలు దాటట్టం లేదని అన్నారు. చేసిన పనికి వారం వారం డబ్బులు చెల్లింపులు చేయాల్సి ఉండగా నెలలు గడిచిన కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వము పని ప్రదేశంలో ప్రమాదాల గురై మరణిస్తే 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించే విధంగా ప్రమాద బీమా సౌకర్యం తీసుకురావాలని డిమాండ్ చేసినారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయి కాబట్టి ఉదయం పూటనే పని పెట్టి, ప్రదేశంలో టెంట్లు వేసి, సరిపడ నీళ్ల తాగడానికి అందించి, కూలీలందరికీ ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, రెండుసార్లు హాజరు తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో రామ చంద్రం, రాధమ్మ,వరలక్ష్మి ్మ, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా కామ దహనం

మోటకొండూర్ మార్చి 14 (ప్రభాతవార్త)



మండల కేంద్ర తో పాటు మండల వ్యాప్తంగా కనుల పండుగగా కామ దహనం హోలీ పండుగ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారుహోలీ అనేది వసంత రుతువును స్వాగతించే పండుగ శీతాకాలపు నీలిమంటలు తొలగిపోయే రోజు చెడుపై మంచి గెలిచిన సందర్భంగా ప్రత్యేకంగా మనము ఈ పండుగను నిర్వహించుకుంటాము. హోలీకి ఒకరోజు ముందే కామ దహనం చేస్తారు. అంటే చెడును అగ్నిలో వేసి కాల్చేస్తారు మన వైపు హోలీ పండుగను రంగుల చల్లుకోవడం ద్వారా నిర్వహించుకుంటాం అందులో భాగంగా రాజీవ్ నగర్ లో హోలీ పండుగ సందర్భంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా రంగులు చల్లుకొని హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం



రాజాపేట, మార్చి 14 (ప్రభాతవార్త)

లాలాపేట ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియంలో గురువారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మార్చ్ 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కన్స్యూమర్ కార్నివాల్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కన్స్యూమర్ ఆర్గనైజేషన్ సభ్యులు వివిధ జిల్లాల నుండి హాజరై బి ఐ ఎస్, సి ఆర్ ఓ అవగాహన సదస్సు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం రిటైర్డ్ జస్టిస్ ఎంఎస్కే జైస్వాల్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు బ్యూరో ఇండియన్ స్టాండర్డ్స్ చైర్మన్ డాక్టర్ సతీష్, డైరెక్టర్ హరీష్, ఎఫ్ ఎస్ ఐ రిటైర్డ్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి లు పాల్గొని వినియోగదారులకు వారికి జరిగే నష్టాలు ఉండవలసిన అవగాహన, ఎక్కడ సమస్యలు ఎదురవుతున్నాయని, వాటిని ఎక్కడ పరిష్కరించుకోవాలి అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ కమిటీ సభ్యులు వివిధ జిల్లాల నుండి విచ్చేసిన వాలంటీర్స్, వినియోగదారులు పాల్గొన్నారు.

## హుషారుగా హోలీ పండుగ వేడుకలు

రాజపేట, మార్చి 14 (ప్రభాతవార్త)



రాజాపేట మండలంలో రంగుల పండుగ హోలీ వేడుకలు శుక్రవారం జోరుగా హుషారుగా సాగింది. ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది. వయోభేదం లేకుండా చిన్నారులు పెద్దలు, వృద్ధులు కలిసి హోలీ పండుగ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సందర్భంగా రాజపేట ఎస్సై అనిల్ కుమార్ సాంప్రదాయ రంగులను చల్లుకోవాలని సూచించారు. డబ్బు చప్పుళ్లతో గ్రామంలో ఊరేగింపు జరుపుకుంటూ నృత్యాలు చేసుకుంటూ హ్యాపీ హోలీకి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడు జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ప్రజల్లో ఐక్యత స్నేహభావం రంగుల పండుగ ద్వారా మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ సంబరాలు ఆనందంగా జరుపుకున్నారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నట్టు తిరుమలేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, తాజా మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

## మాజి మంత్రి జానారెడ్డిని కలిసిన ఉపేందర్ రెడ్డి

ఆలేరు మార్చి 14 (ప్రభాతవార్త)



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి శుక్రవారం మాజీ మంత్రి జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోవు కాలంలో పార్టీలో తమకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు

## ఉపాధి కూలీల హోలీ సంబరాలు

నడిగూడెం, మార్చి 14, (ప్రభాతవార్త):

నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధి కూలీలు పని చేస్తున్న వర్క్ సైట్ వద్ద హోలీ పండుగను పురస్కరించుకొని ఉపాధి కూలీలు సాంప్రదాయ రంగులను చల్లుకొని శుక్రవారం హోలీ సంబరాలు జరుపుకున్నారు. సాంప్రదాయబద్ధమైన రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. సుఖ సంతోషాలతో జీవించాలని, ప్రజలందరికి మంచి జరగాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. సంబరాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు లింగయ్య, లక్ష్మి ్మ, కళ్యాణి, గంగరాజు, గురవయ్య, పుష్ప, రమణ పాల్గొన్నారు.



# యాదగిరి గుట్ట వార్త

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు



తుర్కపల్లి ,మార్చ్ 14 (ప్రభాతవార్త)

తుర్కపల్లి మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు బిల్యా నాయక్ తండాలో హోలీ సంబరాల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, పెద్ద మతం, కులం తేడా లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకునే పండుగ హోలీ పండుగ అని అన్నారు .ప్రజలందరూ హోలీ పండుగ సందర్భంగా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి ,మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, నాయకులు దేవరుప్పల ఐలయ్య, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, రాజారాం నాయక్, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, వనగట్ల సుదర్శన్, వల్లపు రమేష్, రామగొని వెంకటేష్ గౌడ్, పట్టు నాయక్ ,దొంకని వెంకటేష్, నిఖిల్ గౌడ్, పాంగల బాలకృష్ణ, ఎరుకల వెంకటేష్ గౌడ్, సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ నాయక్, పాల్గొన్నారు

## గుండ్ల గూడెం వాసి ప్రభుత్వ లెక్చరర్ గా నియామకం..

ఆలేరు మార్చి 14 (ప్రభాతవార్త)



ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామానికి చెందిన ముస్త్యాల సుగంధిని ఇటీవల టీ జీ పి ఎస్ సీ ప్రకటించిన ప్రభుత్వ లెక్చరర్ ఉద్యోగ నియామకాలలో సివిక్స్ భాగంలో ఓపెన్ కేటగిరిలో 8వ ర్యాంకు సాధించి ప్రభుత్వ లెక్చరర్ గా ఎంపికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా రవీంద్ర భారతి హైదరాబాదులో నియామక పత్రం అందుకున్నారు. తనకు ఎంపిక కాబడిన టువంటి గవర్నమెంట్ జూనియర్ కళాశాల( బాలికలు) ఫలక్ నామా హైదరాబాదులో గురువారం విధులలో చేరారు. తమ తల్లిదండ్రులు ముస్త్యాల రవికుమార్ నిర్మల ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉన్నారు తమ కుమార్తె లెక్చరర్ గా ఎంపిక కావడం తో సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సుగంధిని కి మండలంలోని పలువురు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ సాయం

రాజాపేట మార్చి 14 (ప్రభాతవార్త)

సింగారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కర్ల కర్ణాకర్ రెడ్డి వడదెబ్బకు మృతి చెందిన ఉపాధి కూలీ బొల్లారం నర్సమ్మ కుటుంబానికి శుక్రవారం 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కరుణాకర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

మఠంపల్లి, మార్చి 14 (ప్రభాతవార్త)

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఏకపక్షంగా మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం పట్ల శుక్రవారం ఆ పార్టీ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీలో రైతుల పక్షాన మాట్లాడుతున్న మంత్రి మాటలకు సమాధానం చెప్పలేక బడ్జెట్ సమావేశాల నుండి సస్పెండ్ చేయడం దుర్మార్గమని వారన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య పార్టీ సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి కుందూరు వెంకటరెడ్డి బానోతు సైదమ్మ దాసరి విజయలక్ష్మి ్మ వెంకటరమణ కోలాహలం లక్ష్మీ ్మనరసింహారాజు పాండు నాయక్ భద్రం రాజు రామారావు జాల కిరణ్ రాజీవ్ పల్లె మట్టయ్య వెంకట్ రెడ్డి సురేష్ బాలకృష్ణ అయ్యప్ప వీరారెడ్డి హుస్సేన్ రెడ్డి కొండలు

# ఈ నెల 16న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయండి

తుంగతుర్తి.మార్చి14. ప్రభాతవార్త

ఈనెల 16న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో సాయంత్రం మూడు గంటలకు జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ,బీసీ కుల గణనలను చేయడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రెండింటిని విజయవంతంగా అమలు చేసిందని అందుకే కృతజ్ఞతాపూర్వకంగా ఏర్పాటు చేసిన ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు .రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందని గత ప్రభుత్వం చేసిన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ పథకాలను అమలు చేస్తూ ప్రజా మన్న లను పొందుతుందని అన్నారు .ముఖ్యంగా ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందున్నదని అన్నారు .బీసీలకు అన్యాయం జరగకుండా బీసీ కులగణను చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బీసీ పక్షపాతిగా వ్యవహరించిందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని రంగాల్లో న్యాయం చేకూరిందని చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు .తుంగతుర్తి నియోజకవర్గాన్ని గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే మందుల సామేల్ సారధ్యంలో సుమారు 1400 కోట్ల రూపాయల అభివృద్ధి నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు .ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేతిరెడ్డి ఆనకట్టల మరమ్మతు అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల సౌకర్యం మండలాల్లోని గ్రామాల మధ్య లింకు రోడ్ల సౌకర్యం తో పాటు మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధిలో వెనుకబడిందని నేడు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సారాజ్యంలో అభివృద్ధి చురుకుగా కొనసాగుతుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం



మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు .ఈనెల 16న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాజీ మంత్రి వర్యులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి నలగొండ పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి రఘువీర్ రెడ్డి లు,చీఫ్ విప్ అవిలయ్య యాదవ్, లతోపాటు ఎస్సీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హాజరవుతారని అన్నారు .కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు సభను దిగ్విజయం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.స్పీకర్ పై అగ్రవర్ణ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాంతెలంగాణరాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఏకవచన సంబోధనను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర రైతు కమిషన్ మేంబర్ సూర్యాపేట డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారుఈ సమావేశంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాడి సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, నాగారం మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య యాదవ్ ,తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఆకుల బుచ్చిబాబు ,దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్. మల్లెపాక రామచంద్రు ,బొంకూరినాగయ్య లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## ప్రజల దృష్టి మరణించేందుకే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పై సస్పెన్షన్ వేటు

తుంగతుర్తి. మార్చి 14. ప్రభాతవా



క్షేత్రస్థాయిలో పంటలు ఎండిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ చేస్తారా అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు శుక్రవారం బండ రామారంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రభుత్వం నిండు శాసనసభలో సస్పెండ్ చేయటం ఏమిటని ప్రశ్నించారు సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఏ విధమైన తప్పు మాట అనలేదని స్పీకర్ను అవమానపరచలేదని ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న డని అన్నారు ప్రజల దృష్టిని మరణించడానికి సస్పెన్షన్ చేశారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఆత్మ విమర్శ చేసుకొని జగదీశ్వర్ రెడ్డి పై విధించిన అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు

## రంగులు పూసుకున్న మహిళలు

తిరుమలగిరి మార్చి 14 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలోని మహిళలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు హోలీ అంటేనే ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వంకు ప్రతీక అయిన రంగుల పండుగ హోలీ మఅందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకొస్తుందని హోలీ పండుగ సందర్భంగా , టైలర్స్ అసోసియేషన్, మహిళ టీచర్లు మహిళా సంఘాలు అదే కాకుండా మనలోని అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన హోలీ వేడుకలకు మహిళలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హోలీ పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ జీవితాల్లో కష్టాలన్నీ తొలగి జీవితం ఆనందమయం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.నేడు అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారని అన్నారు.హోలీ వేడుకల్లో మహిళలు అందరితో కలిసి పాల్గొని నూతన ఉత్సాహం నింపుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సురుగురు అనిత బైరెడ్డి శ్రీదేవి చల్ల కవిత చల్ల రమాదేవి సరిత నిర్మల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పై సస్పెన్షన్ సరి కాదు

నూతనకల్.. మార్చి 14. ప్రభాతవార్త.



క్షేత్రస్థాయిలో పంటలు ఎండిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ చేస్తారా అని బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు గాద్దుల లింగరాజు అన్నారు శుక్రవారం మండల కేంద్రము లో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రభుత్వం నిండు శాసనసభలో సస్పెండ్ చేయటం ఏమిటని ప్రశ్నించారు సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఏ విధమైన తప్పు మాట అనలేదని స్పీకర్ను అవమానపరచలేదని ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న డని అన్నారు ప్రజల దృష్టిని మరణించడానికి సస్పెన్షన్ చేశారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఆత్మ విమర్శ చేసుకొని జగదీశ్వర్ రెడ్డి పై విధించిన అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు

## తుంగతుర్తిలో ఘనంగా హోలీ సంబరాలు

తుంగతుర్తి.మార్చి 14. ప్రభాతవార్త



మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు గ్రామాలలో చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా కుల మతాలకు తారతమ్యం లేకుండా మహిళలు. పురుషులు యువత హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఒకరికొకరు రంగులు పూసుకుని సంబరాలు జరుపుకున్నారు హోలీ వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించుతాయి ఈ హోలీ వేడుకలు ఐక్యతకు అనురాగాలకు మారుపేరు

## శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వాములకు బోనాలు

మోతె . మార్చి 14 ప్రభాత వార్త.




శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వాములకు జాతర మహోత్సవంలో భాగంగా శుక్రవారం మహిళలు పెద్ద ఎత్తున స్వామివారికి బోనాలు సమర్పించారు. ప్రభ బండ్ల ఊరేగింపుతో మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని గ్రామంలోని పురవీధులలో డప్పు చప్పులతో ఊరేగుతూ, దేవాలయం వద్దకు చేరుకొని స్వామి వారికి మూడు ప్రదక్షణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు దేవుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మంచినీళ్ల ప్యాకెట్లను అందజేశారు. జాతర సందర్భంగాగుడి వద్ద పెద్ద సంఖ్యలో దుకాణాలు గెలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో దుకాణాల వద్ద సామాగ్రి కొనుగోలు చేశారు.

## నా సస్పెన్షన్ కి కారణం బహిరంగంగా చెప్పాలి

నాగారం మార్చి 14 ప్రభాత వా



క్తాంగ్రెస్ పార్టీ నుండి నా సస్పెన్షన్కు కారణం బహిరంగగానే చెప్పాలని కాంగ్రెస్ పార్టీ యూత్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జేరిపోతుల సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షుడు చేసే అవినీతిని ఎదిరించి మాట్లాడినందుకు పార్టీ నుండి సస్పెండ్ చేశామని ప్రకటించడం సిగ్గుచేటు అని అన్నారు. శాంతినగర్ లో ఐదు లక్షలతో మంజూరైన సిసి రోడ్లు తనకు తొత్తులుగా వ్యవహరించే వారి ఇండ్ల చుట్టూ వేస్తుండడం తో ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే ఆఫీస్ కి చెరవేశానని అన్నారు. ఇది మనసులో పెట్టుకుని వ్యక్తిగత దూషణకు దిగి,జిల్లా అధ్యక్షుడు కి నాపై లేనిపోని ఆరోపణలు చేప్పి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి నన్ను సస్పెండ్ చేసే హక్కు ఆయనకు లేదని అన్నారు. నేను చేసిన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఏమిటో నిరూపిస్తే స్వచ్ఛందంగా కాంగ్రెస్పార్టీ నుండి తప్పుకుంటానని అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ బిఆర్ఎస్ నాయకుల దగ్గర డబ్బులు తీసుకొని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విచారణ చేసి ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పరశురాములు హుస్సేన్ సలీం జానీ అబ్బులు పాల్గొన్నారు.

## నూతనకల్ లో ఘనంగా హోలీ సంబరాలు

నూతనకల్.మార్చి 14. ప్రభాత వార్త.

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు గ్రామాలలో చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా కుల మతాలకు తారతమ్యం లేకుండా మహిళలు. పురుషులు యువత హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఒకరికొకరు రంగులు పూసుకుని సంబరాలు జరుపుకున్నారు హోలీ వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించుతాయి ఈ హోలీ వేడుకలు ఐక్యతకు అనురాగాలకు మారుపేరు జరుపుకున్నారు



# చౌటుప్పల్‌లో ఘనంగా హోళీ వేడుకలు

చౌటుప్పల్, మార్చి 14 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శుక్రవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వసంత రుతువును ఆహ్వానిస్తూ వయో, లింగ భేదం లేకుండా వివిధ రకాల రంగులు, ద్రవాలతో హోళీ వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. గురువారం రాత్రి కాముదు కాల్చారు. స్థానిక బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాముదు కాల్చారు. స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయం ముందు స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టి హోళీ వేడుకలను నిర్వహించారు. ఉట్లె కొట్టిన వారికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ రూ.500లను బహుమతిగా అందజేశారు. వేడుకల్లో స్నేహ యూత్ అధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, తోర్పునూరి మల్లేశంగౌడ్, పరమేష్, ఆదిమూలం శ్రీనివాస్, మామిడి రాములు, మామిడి శివకుమార్, చింతల శేఖర్‌రెడ్డి, ఒరగంటి వెంకటేశం, మౌతాల



రాకేష్, యాట కిరణ్, పాలకుర్ల గణేష్‌గౌడ్, డాకోజు అజయ్‌తో పాటు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. అదే విధంగా రత్నానగర్, హనుమాన్‌నగర్, భరత్‌నగర్, సుందరయ్య కాలనీ, మారుతీనగర్, వలిగొండ రోడ్డులో గల కళ్లెం పెంటారెడ్డి కాలనీ తదితర కాలనీల్లో హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో ఒకరిపై ఒక్కరు రంగులు వేసుకుంటూ ఆటా.. పాటలతో హోళీ వేడుకలను నిర్వహించారు. హోళీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ నమ్ముదకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.

దండుమల్కాపురంలో..

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో హోళీ వేగుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మాజీ వార్డు సభ్యులు దేవ శ్యామ్‌సుందర్ ముదిరాజ్, మాజీ సర్పంచు వెల్పర్తి యాదగిరి, సుక్క రవీందర్, కలగోని శ్రీధర్, బుర్ర శివకుమార్, ఈద్దుల మహేందర్, పల్లకాడు దర్శన్, కంచర్ల మధుసూదన్‌రెడ్డి, దౌడి లింగస్వామి, గుండ్ల లింగస్వామి, పక్కీరు వంశీధర్‌రెడ్డి, చిట్టంపల్లి మహేందర్, నెల్లికంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## అక్షర కళా భారతి ఆధ్వర్యంలో పద్య, వచన కవిత పోటీలు

చౌటుప్పల్, మార్చి 14 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవ, శ్రీ విశ్వావసు నామ ఉగాదిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నెల తల్లిని కాపాడుదాం-సహజ వనరులను సంరక్షిం చుదాం అన్న అంశంపై పద్య, వచన కవితల పోటీని నిర్వహి ంచడం జరుగుతుందని అక్షర కళాభారతి సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా।।కూరెళ్ల విఠలాచార్య, అధ్యక్షులు మోటె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు సంయుక్త ప్రకటనలో కోరారు. ఈ పోటీల్లో విజేతలకు రాచకొండ పురస్కారంతో పాటు నగదు పారితోషికంను అందజేయడం జరుగుతుందని, తమ కవితలను ఈ నెల 25వ తేదీ లోగా అక్షర కళా భారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఇంటి నెం. 1-19/4, శ్రీమార్కండేయ నగర్, చౌటుప్పల్, యాదాద్రి జిల్లా చిరునామాకు పంపించాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9848175503కు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు. విజేతలకు శ్రీ విశ్వావసు ఉగాది కవి సమ్మేళనములో పురస్కారం అందజేయబడునని వారు తెలిపారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతర పోరు

చౌటుప్పల్, మార్చి 14 ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు అన్నారు. స్థానిక ఎన్నికలు, ఓటరు చైతన్యం కళా యాత్ర మండలంలోని మందోళ్లగూడెం, సింగరాయిచెర్వు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధిద కోసం నిరంతరం పాటుపడే పాలకులను ఎంచుకోవడంతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రజానాట్య మండలి కళా జాత కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ నెల 29న ప్రజా సమస్యలపై తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే మహా ధర్నాకు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యలను విస్మరించారని, ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతర ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో విచ్చల విడిగా కలుషిత రసాయన పరిశ్రమలను ఏర్పాటు చేశారని, దీంతో భూమి, జల, వాయు కాలుష్యం అవుతుందని, దీన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడన్నారు. కాలుష్య నియంత్రణ కోసం ప్రజా ఉద్యమాలను నిర్వహించడం కోసం సిపిఎం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు



సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాగీరు కిష్టయ్య, ఎండి.పాషా, గోశిక కరుణాకర్, మాజీ ఎంపిటిసి చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, అవ్వారు గోవర్ధన్, ముల్యాలు, బూర్గు చంద్రకళ కష్ణారెడ్డి, సప్పిడి రాఘవరెడ్డి, ఒట్టబోయిన శేఖర్, నీలం అజయ్య, పాపగళ్ల లింగస్వామి, బోరెం నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మానె సాలయ్య, సప్పిడి లక్ష్మారెడ్డి, నీల శ్రీను, యాట బాలరాజు, ముత్యాలు, పల్లె మధుకృష్ణ, పొట్ట శ్రీను, ఎస్‌కె.మదార్, శివ, గణేష్, మహేష్ తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చౌటుప్పల్, మార్చి 14 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఇండస్ట్రీయల్ పార్కులో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. అబ్దుల్లాపూర్ మండలం గౌరెల్లి గ్రామానికి చెందిన చెంచల అశోక్ గత 8 సం.రాలుగా కుటుంబ సభ్యులతో కలిసి మజీద్‌పూర్ గ్రామంలో నివాసం ఉంటు మేస్త్రీ పనులు చేసుకుంటు కుటుంబ పోషన సాగిస్తున్నాడు. మల్కాపురంలోని పారిశ్రామిక పార్కులో మేస్త్రీగా పనిచేస్తూ గురువారం సాయంత్రం మోటార్ సైకిల్‌పై ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో అతివేగంగా వచ్చి పార్కు గేటుకు ఢీకున్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అశోక్‌ను చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని సోదరుడు చెంచల రాజు ఇచ్చిన ఫిర్యాదే మేరకు ఎస్ఐ సి.యాదవరెడ్డి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

కరకగూడెం,ప్రభాత వార్త:

మండలంలోని సమత్ బట్టుపల్లి పంచాయితీ బుర్దారం అటవీ ప్రాంతంలో వెలసియున్న జ్వాలా లక్ష్మీ నరసింహ స్వామి వారిని, చొప్పల గ్రామంలోని ముసలమ్మ తల్లిని హోళీ పండగ సందర్భంగా శుక్రవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు ఘనస్వాగతం పలికారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని నరసింహ స్వామిని కోరుకున్నానని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్,నియోజకవర్గ మహిళ నాయకురాలు పోలె బోయిన శ్రీవాణి,మండల నాయకులు ఎర్ర సురేష్ తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.



## చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ

### సత్తుపల్లి,విశ్వశాంతి లో ఘనంగా హోలీ వేడుకలు

సత్తుపల్లి మార్చి 14 ప్రభాతవార్త

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ.హోలీ అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. ఈ పండగ సందర్భంగా ఒకరి ముఖానికి ఒకరు రంగులు పూసుకుని శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని పోలీసులు జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఘనంగా రంగుల పండుగను జరుపుకున్నారు. విశ్వశాంతివిద్యాలయంలో విద్యార్థులు హోలీ సందడి చేశారు. ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ స్నేహితులతో కలిసి ఉత్సాహంగా రంగులతో ఆడుకున్నారు.రంగులు చల్లుకోవడం ద్వారా ఐక్యత, సోదర భావం చాటుకున్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ ప్రజలను ఏకం చూస్తుందన్నారు. హోలీ పండుగ విశిష్టతను వివరించారు. హిరణ్య కశ్యపు అనే రాక్షస రాజు బ్రహ్మ దేవుని వరం చేత దృష్ట అహంకారిగా మారి తన కుమారుడు ప్రహ్లాదుడుతో సహ ప్రజలను హింసించిన తీరును వివరించారు.

## .ముస్తాబవుతున్న అభయాంజనేయ స్వామి ఆలయం

వేంసూర్,మార్చి 14,ప్రభాత వార్త.

వేంసూర్ మండలం లక్ష్మీనారాయణ పురములో ఏం చేసియున్న శ్రీ సత్య అభయ ఆంజనేయస్వామి దేవస్థానం 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు 18 19 తేదీల్లో నిర్వహించడానికి ఆలయ వ్యవస్థాపకు లైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు టి భాస్కర శర్మ, టి కృష్ణమూర్తి శర్మలు ప్రత్యేక ఏర్పాట్లుచేస్తున్నారు. మంగళ బుధ వారాలు రెండు రోజులు పాటు స్వామి వారి సన్నిధిలో జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు శ్రీ సత్య అభయఆంజనేయ స్వామి ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు.ఉత్సవాల సందర్భంగా తొలిరోజు మంగళవారం స్వామివారికి సుప్రభాత సేవ,అభిషేకం, మంగళ వాయిద్యాలతో మంగళ తోరణాలు,విఘ్నేశ్వర పూజ,మండపారాధన, రాత్రి ఎనిమిది గంటలకు వల్లి దేవా సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణము అనంతరం తీర్థప్రసాదాలు ఆలయ బాధ్యులు ఏర్పాటు చేశారు. రెండవ రోజు బుధవారం ఉదయం సుప్రభాత సేవ, స్వామివారికి అభిషేకం సహస్రనామార్చన 9 గంటలకు పూర్ణాహుతి ఉదయం 9:30 గంటలకు లక్ష్మీనారాయణపురం గ్రామం భక్త బృందం సే హనుమాన్ చాలీసా పారాయణం పదిన్నర గంటలకు హనుమత్ కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరుపుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు భాస్కర శర్మ రాధాకృష్ణ మూర్తి శర్మ లుతెలిపారు. అనంతరం భక్తులకు మహా అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని తిలకించటానికి స్వామివారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులకు, ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు భాస్కర శర్మ రాధాకృష్ణమూర్తి శర్మ లు ఏర్పాట్లు చేస్తున్నారు.

## టిఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ కు ఎమ్మెల్యే సన్మానం.

శాయంపేట,మార్చి 14,( ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల



మధుసూదన్ ను శుక్రవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శాలువతో సన్మానించారు. ఈ మేరకు పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం వారి హక్కుల సాధనకై కృషి చేయాలని మధుసూదన్ కు సూచించారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ మండల ప్రజాక్షేత్రంలో గత కొంతకాలంగా పనిచేసిన అనుభవం ఉందని తన పద్మశాలి కుటుంబం కోసం అహర్నిశలు శ్రమిస్తునని పేర్కొన్నారు.

## పోలీస్, ప్రెస్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు.

### మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై జక్కుల పరమేష్.

శాయంపేట, మార్చి 14, (ప్రభాతవార్త)

శాయంపేట పోలీస్,ప్రెస్ మిత్రులు కలిసి స్టేషన్ ప్రాంగణంలో హోలీ సంబరాలు ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ పకృతి సహజ సిద్ధమైన రంగులతోనే హోలీ వేడుక ప్రెస్ మిత్రుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అనంతరం మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు ఏఎస్ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామ్ నాయక్, రైటర్ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రవిందర్, చందు, సాంబమూర్తి, రంగు శ్రీధర్ ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీక.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

.శాయంపేట,మార్చి14, (ప్రభాతవార్త)

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకని భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని మదీన మజీదులో ఎమ్మెల్యే గండ్ర సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనమందరం సోదర భావంతో ఉండాలన్నారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



## హనుమకొండ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో హోలీ సంబరాలు

### ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రభాతవార్త సుబేదారి:

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తన క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు గౌరవనీయులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి స్వీట్స్ అందజేసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉద్యోగులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొని, శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెడుపై విజయమే హోలీ అర్థం అని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీప్రియ, పవిత్ర, శ్రీ లక్ష్మి, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్య, నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## బోధగయ మహాబోధిని రక్షించుకుందాంబుద్ధ విహార్ బౌద్ధులచే నిర్వహించాలి

### అంబేద్కర్ యువజన యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య




మార్చి 14, ప్రభాతవార్త బాలసముద్రం :

బోదగయమహాబోధి బుద్ధవిహార్ ను బౌద్ధులచే నిర్వహించాలని, బిటి ఆక్ట్ 1949 ని రద్దు చేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య డిమాండ్ చేశారు. బోధగయను రక్షి ంచి బుద్ధ విహార్ ను రక్షి ంచే పూర్తి బాధ్యత బౌద్ధ బిక్షువులకే ఇవ్వాలని బోధగయలో పోరాటం చేస్తున్న బౌద్ధ బిక్షి వులకు సంఘీభావంగా హనుమకొండ జిల్లా కేంద్రం, అంబేద్కర్ సెంటర్ గౌతమ బుద్ధ విగ్రహ ప్రాంగణం నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన నిరసన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్ధార్థుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందిన బుద్ధగయ లోని ప్రాంతంలో బౌద్ధ వ్యవహారాలను బీటీ యాక్ట్ 1949 ఏర్పాటు చేసుకొని బౌద్ధ సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఉన్నారని అందులో నలుగురు బ్రాహ్మణులు, నలుగురు బంతేలు, ఒక కలెక్టర్ సభ్యులుగా ఉండి బౌద్ధ వ్యవహారాన్ని కొనసాగిస్తున్న ప్రాంతంలో ప్రస్తుతం బ్రాహ్మణులే బౌద్ధ వ్యవహారాలను కొనసాగించాలని ఒక కుట్రపూరితంగా బంతేజీలకు ఇబ్బందులను కలిగిస్తున్నారని అన్నారు. జాతీయ సమైక్యతలో భాగంగా ఎవరి మతాన్ని వారు నిర్వహించుకోవడానికి స్వేచ్ఛను కల్పించాలని నిరసన ధర్నాలు చేస్తున్న బౌద్ధ భిక్షువులకు సంఘీభావంగా ప్రగతిశీల వాదులు, ప్రజా సంఘాల వారు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బుద్ధ గయను రక్షి ంచాలని వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లకు నివేదిం చనున్నట్లు తెలిపారు. ధర్నాను ఉద్దేశించి ఆదివాసి ఉద్యమ కారులు సోమ రామమూర్తి మాట్లాడుతూ లౌకిక భారతదేశంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వం ఉన్నప్పుడు, ప్రతి మతాన్ని గౌరవించినప్పుడే భారత రాజ్యాంగం వర్ధిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుట్ల రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు డాక్టర్ నవీన్, బిఎల్ఎఫ్ నాయకులు ఐతం నగేష్ పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా ఘనంగా హోళీ వేడుకలు

కూసుమంచి, మార్చి 14 (ప్రభాతవార్త) : కూసుమంచి మండల వ్యాప్తంగా శుక్రవారం హోళీ సంబురాలు అంబరాన్నంటాయి. మండలకేంద్రంలోని ప్రధాన సెంటర్లో యువత పెద్దఎత్తున రంగులు చల్లుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలంగాణ బీసీ సంఘం అధ్వర్యంలో బీసీ నాయకులు రంగులు చల్లుకుని సంబురాలు జరుపుకున్నారు. సబ్బండ వర్గాల సమూల కలయిక అని అభివర్ణించారు. ఈ హోళీ వేడుకలు స్నేహభావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.

## ఎక్సైజ్ కాలనీలో ఘనంగా హోలీ వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఉదయాన్నే స్నేహితులు బంధువులు ఒకే దగ్గర చేరి వివిధ రకాల రంగులతో ఒకరినొకరు ఆప్యాయంగా సంతోషాలతో వారి యొక్క జీవితం రంగులమయం కావాలని ఈ హోలీని ఘనంగా నిర్వహించుకున్నారు



## ప్రపంచ గతిని మార్చిన కారల్ మార్క్స్ సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రీ బిక్షపతి

మార్చి 14, ప్రభాతవార్త బాలసముద్రం :

పీడిత తాడిత శ్రమజీవుల అండగా పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా ప్రపంచ గతిని మార్చిన మేధావి కారల్ మార్క్స్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. నిరంతర అధ్యయనం చేస్తూ దాదాపు 30 సంవత్సరాల పాటు దాస్ కాపిటల్ పెట్టుబడి గ్రంథాన్ని రచించి కార్మిక వర్గానికి అండగా కుటుంబంలో అనేక ఇబ్బందులు వచ్చినా పిల్లలు అనారోగ్యంతో చనిపోయినా కూడా దహన సంస్కారాలకు డబ్బులు ఇవ్వలేని ఇంటి అద్దె చెల్లించలేని దేశాల నుంచి బహిష్కరించిన కూడా లండన్ లో తన జీవితాన్ని తుది శ్వాస విడిచిన వ్యక్తి కారల్ మార్క్స్ అన్నారు. ప్రపంచాన్ని అప్పటివరకు పలువురు మేధావులు పరిపరి విధాల అధ్యయనం చేసి భాషలు చెప్పినప్పటికీ కారాలు మార్క్స్ ఒక్కరే ప్రపంచాన్ని మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉన్నదని తెలియ చెప్పడమే కాకుండా ఆ ప్రపంచాన్ని మార్చడం కోసం ఆయుధాలను అందించిన గొప్ప వ్యక్తిని భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కారల్ మార్క్స్ 114 వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కారులు మార్క్స్ చిత్రపటానికి జిల్లా నాయకత్వం సమక్షంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అసమానతలతో కూడిన పెట్టుబడిదారీ సమాజాన్ని మార్చడం, సమ సమాజ సమాజాన్ని నడిపించడం, దోపిడి రహిత సమాజాన్ని నిర్మించడం కోసం కారుల మార్క్స్ జీవితాంతం కృషి చేశారని అన్నారు. ప్రపంచ మానవాళికి మార్క్సిజం మాత్రమే ప్రత్యామ్నాయ మార్గం అని, పెట్టుబడిదారీ విధానం లో దోపిడి సామాన్యమే అని, అతిథుడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల్లోకి రావడం తధ్యమని, వారికి ఆయుధమే మార్క్స్ అందించిన కమ్యూనిస్టు ప్రణాళిక అని బిక్షపతి గారు అన్నారు. మన సమాజం కోసం దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేయడమే మార్క్స్ కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నేదునూరి రాజమౌళి, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్ నాయక్ , బత్తిని సదానందం, ఎదునూరి వెంకటర్రాజ, బొట్టు బిక్షపతి, కొట్టేపాక రవి, దామెర సుదర్శన్, కొండ నరసయ్య, ప్రవీణ్, భగ్గి రాజు పాల్గొన్నారు.



# ఘనంగా హోళీ సంబరాలు

## ప్రతి ఒక్కరూ ఐక్యతతో హోళీ జరుపుకోవడం సంతోషకరం -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్



*మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త*

రంగుల పండుగ హోలీ వేడుకలు శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా చిన్న పెద్ద యువత మహిళలు తేడా లేకుండా ప్రజలు అనందోత్సవాల నడుమ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు బాటిల్లలో రంగు నీళ్ల తయారు చేసి తమ స్నేహితులపై చల్లగా, యువత ఒకరిపై ఒకరు రంగులు కోడి గుడ్లతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ద్విచక్రవాహనాలపై తిరుగుతూ ఒకరి కొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అపార్ట్‌మెంట్‌లు,గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో సామూహికంగా వేడుకలు జరిగాయి. హోలీ పండుగ అనేది చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులో మునిగి తెలుతూ బంధుత్వాలను స్నేహాలనుమరింత దగ్గర చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో హోళి పండుగను అంగరంగ వైభవంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో హోళీ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల, ఉపాధ్యాయులు, మహిళలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌తో కలిసి హోళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐక్యతతో అందరూ కలిసి హోలీ పండుగను జరుపుకున్నందుకు అనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు స్కైలాబ్‌నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవినాయక్, దేశిడి శేఖర్‌రెడ్డి, 25వ ఇంచార్జి గోదాల జానకిరాంరెడ్డి, ఎంఇఒలు బాలునాయక్, బాలాజీనాయక్,రవినాయక్, లక్ష్మణ్, వెంకన్ననాయక్, ఉద్యోగ సంఘం కన్వీనర్ మాలోతు దశరథనాయక్, జిల్లా అధ్యక్షులుకుర్ర కృష్ణకాంత్, రవినాయక్, రవితేజ, నాగు, బాలాజీ, లక్ష్మణ్, మక్లా, సైదులు, మంత్రు, భీమ్లా, వెంకన్న, శ్రీనివాస్,రవీందర్‌నాయక్, నాగునాయక్, సక్రు, హరినాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధనావత్



భాస్కర్‌నాయక్, తదితరులు సాల్గొన్నారు.పిఅర్‌టియు సంఘం అధ్వర్యంలో:పిఅర్‌టియు సంఘం అధ్వర్యంలో వసంతోత్సవ వేడుకల్లో మండల విద్యాధికారులు ఎల్.బాలునాయక్, వెంకన్న, లక్ష్మణ్, ఉపాధ్యాయులుగుడిపాటి కోటయ్యయాదవ్, కోల రాంరెడ్డి, రాజు, మైనం కృష్ణయ్య, ఏ కురువనాయక్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులుఅశోక్‌కుమార్, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రభార్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, పులిపాటి సత్యనారాయణ, రమేష్, రంగారెడ్డి, వడ్డగాని జానయ్యగౌడ్,శ్రీనివాస్, బాలు, సుదర్శన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శంకర్, భాషానాయక్ తదితరులు పాల్గొన్నారు. యాదవ సంఘం అధ్వర్యంలో,.మిర్యాలగూడ యాదవ సంఘం అధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారంఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)కి హోలీ పండుగ సందర్శంగా శుభాకాక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు సర్నాల వెంకన్నయాదవ్, గుడిపాటి కోటయ్యయాదవ్, యాదవ సంఘం పట్టణ అధ్యక్షులుకట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, మందుల అశోక్‌కుమార్, జానపాటి శ్రీనివాస్, గంగుల బిక్షంయాదవ్, బచ్చన మహేష్‌యాదవ్‌తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు తిరునగరు భార్గవ్, తిరునగరు నాగలక్ష్మి,మిల్లర్స్ నాయకులు కర్నాటి రమేష్‌తో పాటు చిలుకూరి శ్యామ్‌లు హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడమండలం గోగువారిగూడెంలో యువకులు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగామిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో వంశీసాయి రైస్‌మిల్లులో హోళి సంబరాలు హమాలీ యూనియన్ అధ్యక్షులు కంచగంట్ల లింగయ్యయాదవ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్క నగేష్, బంటు రామచంద్రు, శివ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డు నిబంధన లేకుండా ఇందిరమ్మ ఆత్మీయభరోసా అమలు చేయాలి

### తె వ్య కా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి14,ప్రభాతవార్త:*



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ జాబ్‌కార్డు నిబంధన లేకుండా అమలు చేయాలని తె వ్య కా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ కోరారు.మండలంలోని శ్రీనివాసపురం లో వ్యవసాయ కార్మికుల స్థితిగతులపై శుక్రవారం ఇంటింటిసర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి రూ12 వేలు ఇస్తానని కాంగ్రెస్ నాయకులు మేనిపెస్టో లో చెప్పి ఏడాది తరువాత పథకం అమలుచేయటానికి ఉపాధి హామీపని జాబుకార్డు రూల్ పెట్టడం సరికాదన్నారు. జాబుకార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే కొత్త జాబ్‌కార్డు లు ఇవ్వడం లేదని చెప్పారు . హామీలు ఇచ్చిన ప్రభుత్వమే దానిని అమలు చేయకపోతే ఎవరిని అడగాలో చెప్పాలని ప్రశ్నించారు.గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు,నూతన రేషన్‌కార్డులు,సామాజిక భద్రత పెన్షన్స్ కోసం అనేకమంది ఎదురుచూస్తున్నారని అవి మంజూరుచేయాలని డిమాండ్ చేశారు. రేషన్‌షాపు ల ద్వారా కూడా 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని కోరారు.వ్యవసాయ కూలీలుగా గ్రామాల్లో 70 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారందరికీ 200 రోజులు పని దినాలు కల్పించి కనీస కూలి రూ 800 రూపాయలు ఇవ్వాలని, ప్రమాదబీమా సౌకర్యం, వ్యవసాయ కూలీలకు వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల గోపరాజు, మడూరి నరసింహచారి,కట్ట కృష్ణారావు,బిందు,వెంకటేశ్వర్లు , పుష్ప,సూరమ్మ,సైదమ్మ, రామనరసమ్మ తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్నంటిన హోళీ సంబరాలు రంగులమయంగా మారిన వీధులు

### ఘనంగా హోళీ వేడుకలను నిర్వహించుకున్న మండల ప్రజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 14*



మండల వ్యాప్తంగా హోలీ సంబరాలను కవారం ఘనంగా నిర్వహించుకున్నారు.చిన్నా, పెద్దా కలిసి రంగులు చల్లుకుంటూ ఆనందాలను పంచుకున్నారు.మండలంలోని అన్ని పార్టీ కార్యాలయాల్లో, కాలనీల్లో, మైదానాలలో మహిళలు, పురుషుల ు,యువతీయు వకులు,చిన్నారులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులతో ముంచెత్తారు.మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో నార్కట్‌పల్లి గ్రామంలోని ఆర్యవైశ్యులంతా ఒకే చోట చేరి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.అందరూ ఒకే చోట చేరుకుని సంబరాలను నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆర్యవైశ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.హోలీ పాటలకు స్టెప్పులేశారు, మహిళలు కబడ్డీ ఆడి ఆనందకేళి జరుపుకున్నారు.సంబరాలలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, కర్నాటి రమాదేవి శ్రీనివాస్, బిల్లకంటి గత శ్రీకాంత్, పట్టణ ఆర్యవైశ్యులు,వ్యాపారస్తులు, మహిళలు,యువతీ యువకులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాలుని మాస కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 14*



మాఘపౌర్ణమి హోళీ సందర్భంగా మండలంలోని గోపలాయిపల్లిలో గోముఖ పర్వతంపై హిరహర క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేతంగా శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి మాసకళ్యాణోత్సవాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి రాజేశ్వరిదేవి దంపతుల ఆధర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆలయ అధికారుల సూచనలమేరకు భక్తులు సాంప్రదాయ దుస్తులతో కళ్యాణోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు.కార్యక్రమంలో అనుదీప్ రెడ్డి సంజన, సుధాకర్ రెడ్డి మమత, దేవేందర్ గౌడ్ సుజాత, నర్సింహ్మారెడ్డి ఇందిర, లక్ష్మీపతి లావణ్య, వెంకటేశ్వర్లు జ్యోతి, రాజయ్య జయలక్ష్మి, రవీందర్ నాగమణి దంపతులు, నార్కట్‌పల్లి, చిట్యాల, గోపలాయిపల్లి తదితర గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.కళ్యాణోత్సవం అనంతరం భక్తులను అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్యస్వామి కల్యాణం





మేళ్లచెరువు మార్చి 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్యస్వామి దేవాలయంలో శు క్రవారం జరుగుతున్న కళ్యాణ మహోత్స వ కార్యక్రమాల్లో భాగంగా మేళ్లచెరువు కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైటింగ్ ప్రభలను, అన్నదాన కార్యక్రమాలను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షులు జెట్టి కుసుమకుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్మ కులంలోగల నిరుపేదలందరినీ అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. కమ్మ మహిళసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో పాల్గొని తదుపరి లక్ష్మి తిరుపతమ్మఅమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని స్థానిక కమ్మ కులసంఘం వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర స్థాయి కమ్మ సంఘ నాయకులు,పెద్దలు నాదెండ్ల బ్రహ్మం,ఎర్నేని వెంకటరత్నంబాబు,ముత్తవరపు పాండురంగారావు,రావిళ్ల సీతారామయ్య ,హరిబాబు, వెంకటేశ్వరరావు,వేమూరి సురేష్,కళ్యాణ చక్రవర్తి,బం డారుపల్లి రామకృష్ణ,కందుల సురేష్‌చౌదరి,అశోక్‌తోపాటు కమ్మ కులానికి చెందిన అన్ని కుటుంబాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా న్నరు.

## ఘనంగా శ్రీలక్ష్మి సహస్రనామ స్తోత్రపారాయణములు

మేళ్లచెరువు మార్చి 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వా మి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మీదేవి జయంతి కార్యక్రమాలలో భాగంగా శ్రీలక్ష్మి సహస్రనామ స్తోత్రపారాయణములు,శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణములు, హారతులు, అన్నప్రసాద వితరణలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాథుని రంగభట్టరాచార్యులు,సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,మారేపల్లి పవన్‌కుమారాచా ర్యులు,బొర్రా రాజగోపాలం,స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 14 ప్రభాతవార్త

వాసవి క్లబ్ సూర్యాపేట జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో వాసవి క్లబ్ అండ్ వాసవి వ నితా లెజెండ్ క్లబ్‌ల ఆధ్వర్యంలో 250 మంది రోగులకు, సిబ్బందికి పండ్లు, జ్యూస్‌ను అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వాసవి క్లబ్ అండ్ వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు (కొండలు),కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు,జడ్‌సి రామ్‌నరేష్,వాసవి వనితాక్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీ రాణి,కోశాధికా రులు తిపిరిశెట్టి ప్రవళిక,కొండా లీలావతి,ఆలేటి వెంకటలక్ష్మి,మౌనిక,అనూష,అపర్ణ,పొలిశెట్టి వెంకటేశ్వర్లు,బూరుగు శ్రీనివాసరావు,గుడిపాటి ప్రవీణ్,హరీష్,అత్తులూరి నరసింహారావు,కొండా రమేష్, డాక్టర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డు నిబంధన లేకుండా ఇందిరమ్మ ఆత్మీయభరోసా అమలు చేయాలి



హుజూర్‌నగర్ రూరల్,మార్చి14,ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ జాబ్‌కార్డు నిబంధన లేకుండా అమలు చేయాలని తె వ్య కా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ కోరారు.మండలంలోని శ్రీనివాసపురం లో వ్యవసాయ కార్మికుల స్థితిగతులపై శుక్రవారం ఇంటింటిసర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి రూ12 వేలు ఇస్తానని కాంగ్రెస్ నాయకులు మేనిఫెస్టో లో చెప్పి ఏడాది తరువాత పథకం అమలుచేయటానికి ఉపాధి హామీపని జాబుకార్డు రూల్ పెట్టడం సరికాదన్నారు. జాబుకార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే కొత్త జాబ్‌కార్డు లు ఇవ్వడం లేదని చెప్పారు . హామీలు ఇచ్చిన ప్రభుత్వమే దానిని అమలు చేయకపోతే ఎవరిని అడగాలో చెప్పాలని ప్రశ్నించారు.గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు,నూతన రేషన్‌కార్డులు,సామాజిక భద్రత పెన్షన్స్ కోసం అనేకమంది ఎదురుచూస్తున్నారని అవి మంజూరుచేయాలని డిమాండ్ చేశారు. రేషన్‌షాపు ల ద్వారా కూడా 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని కోరారు.వ్యవసాయ కూలీలుగా గ్రామాల్లో 70 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారందరికీ 200 రోజులు పని దినాలు కల్పించి కనీస కూలి రూ 800 రూపాయలు ఇవ్వాలని, ప్రమాదబీమా సౌకర్యం, వ్యవసాయ కూలీలకు వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల గోపరాజు, మదూరి నరసింహాచారి,కట్ట కృష్ణారావు,బిందు,వెంకటేశ్వర్లు , పుష్ప,సూరమ్మ,సైదమ్మ, రామనరసమ్మ తదితరులు పాల్గొన్నారు .

## జిఎస్‌టి చెల్లించని దుకాణాలలో కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

### పాఠశాలలో స్పోర్ట్ కిట్ల కొనుగోలుపై మూడు బృందాలు తనిఖీకి సిద్ధం

### హెచ్ఎం, పిడిల మధ్య బేధాభిప్రాయాలే కారణమా...?

తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడం కోసం నిధులు మంజూరు చేస్తుండగా కొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పీఈటిలు (పిడి) ల మధ్య సమన్వయం లేకపోవడంతో తూ తూ మంత్రంగా క్రీడా వస్తువులు కొనుగోలు చేసి రోడ్డెక్కడంతో కొనుగోలు చేసిన సామాగ్రిని పరిశీలించడం కోసం మూడు బృందాలు సోమవారం నుండి తనిఖీ చేయడం కోసం సిద్దమైనట్లు తెలిసింది.



ఇటీవల జిల్లాలోని ఓ పాఠశాలలో పిడికి తెలియకుండా ప్రధానోపాధ్యాయులు స్పోర్ట్స్ కోటాలో మంజూరు అయిన నిధులను డ్రా చేసి, కొన్ని పాత ఆట వస్తువులు, మరి కొన్ని నాసిరకమైన ఆట వస్తువులు కొనుగోలు చేయడంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరగడం, ఫిజికల్ డైరెక్టర్లు ఈ విషయాన్ని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె జిల్లా కలెక్టర్‌కు ఈ విషయం వివరించగా ఆయన తీవ్రంగా పరిగణించి స్పోర్ట్స్ కోటాలో మంజూరైన నిధులతో కొనుగోలు చేస్తున్న స్పోర్ట్స్ కిట్లు జిఎస్‌టి చెల్లించే దుకాణాల నుంచే కొనుగోలు చేస్తున్నారా.. ఆ కిట్లు పిల్లలకు ఉపయోగపడేలా నాణ్యతతో ఉన్నాయో లేవో పరిశీలించి ఓ చెక్ లిస్ట్ రూపొందించి తమకు పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో హెచ్ఎంలు రెండు రోజుల నుండి ఖమ్మం బాట పట్టారు. ప్రాథమిక పాఠశాలలకు రూ. ఐదు వేలు, యూపిఎస్‌లకు రూ. పది వేలు, ఉన్నత పాఠశాలలకు రూ. 25 వేలు వారి ఖాతాల్లో జమ చేస్తుండగా గత సంవత్సరం వరకు మార్చి 31 వరకు ఖర్చు చేసి యూసిలు అందజేయాల్సి ఉండగా గతంలో లాగే కొందరు ఉపాధ్యాయులు గుట్టు చప్పుడు కాకుండా డ్రా చేసే పద్ధతికి బ్రేక్ పడినట్లయింది. మండల జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పండిందని కొందరు ఉపాధ్యాయుల వాపోతున్నారు. జిఎస్‌టి చెల్లించని దుకాణాల్లో స్పోర్ట్స్ కిట్స్ కొనుగోలు చేసి బిల్లులు పెట్టే ఉపాధ్యాయులపై కఠిన చర్యలతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదనపు కలెక్టర్‌ను ఆదేశించినట్లు ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ జరుగుతుండగా, ఉపాధ్యాయులు సమర్పించే బిల్లులు, కొనుగోలు చేసిన కిట్ల నాణ్యత ఏ విధంగా ఉంటాయో వేచి చూడాల్సి ఉంది.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



గరిడేపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

:మండల కేంద్రమైన గండేపల్లి లోని పొనుగోడు క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం సాయంత్రం జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీంతోపాటు మండలంలోని పొనుగోడు గ్రామంలో జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు పొనుగోడు జనసేన పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గరిడేపల్లి పొనుగోడు గ్రామానికి చెందిన జనసేన నాయకులు సుందరి గిరి, ప్రసాద్, సందీప్, సైదులు, సైదా పాషా, మణి వర్మ, బత్తిని మహేష్, కారింగుల అంజయ్య, సోమోజు నరసింహాచారి, జంపాల సతీష్, ఉల్లెందుల వీరబాబు, మామిడి కాశి, గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. మార్చి 14 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహామూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐ ఈ ఆర్పీ లను రెగ్యులర్ చేయాలి



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 14 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులైన ఐ ఈ ఆర్పీలు 790మందిని సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐ ఈ ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఆయన విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ గత 19 సంవత్స రాలుగా రాష్ట్రవ్యాప్తంగా 51వేల మంది దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక బోధన చేస్తున్న ఐ ఈఆర్పీలను మార్చి 7న ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని కోరారు. సమగ్రశిక్ష అభియాన్ పథకం కింద కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న ఐ ఈఆర్పీ ల ను మహారాష్ట్ర, మణిపూర్, హర్యానా రాష్ట్రాల్లో చేసిన విధంగా సర్వీస్ లను క్రమబద్ధీకరణ చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈసమావేశంలో ప్రధాన కార్యద ర్శి పోరెడ్డి కవిత,మురళీధర్‌రావు తదితరులున్నారు.

## రంగం బంజర్‌లో హోలీ వేడుకలు

తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త

మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ నివాసం వద్ద శుక్రవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగులు పూసుకుని, డిజేతో లంబాడి పాటలతో, గిరిజన సాంప్రదాయాలు ప్రకారం నృత్యాలు చేస్తూ హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్, నాగేశ్వరరావు నాయక్, సైదా నాయక్, పేమియా